

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
శనివారం 12 ఏప్రిల్ 2025
పేజీలు 8

## పేదలకు మెరుగైన వైద్యసేవలే లక్ష్యం: మంత్రి సత్యకుమార్



3 లో...


# శ్రీ హరిహరక్షేత్రం 19వ వార్షికోత్సవ ఆహ్వానము





**కార్యక్రమ వివరములు :**

**తేది : 12-04-2025 శనివారం ఉదయం గం. 8-00 లకు**

శ్రీ మహాగణపతి, సుబ్రహ్మణేశ్వర స్వామి వార్లకు అభిషేకము, ప్రాత రౌపాసన నిత్య హోమములు, శ్రీ హరిహరసుత అయ్యప్పస్వామి, శ్రీ భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి, శ్రీ పార్వతీ సమేత నగరేశ్వరస్వామి, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వార్లకు విశేష అభిషేకములు జరుగును.

అనంతరం మూలమంత్ర హోమములు, కళాన్యాస హోమములు, శ్రీచక్రార్చన జరుగును.

**తేది : 12-04-2025 శనివారం మధ్యాహ్నము**

మహాపూర్ణాహుతి, మహాకుంభాభిషేకము, మహా వైభవముగా నిర్వహించబడును. అర్చనానంతరం **అన్నప్రసాదవితరణ**

**తేది : 12-04-2025 శనివారం సాయంత్రం గం. 6-00 గంటలకు**

**శ్రీ హరిహర పుత్ర అయ్యప్పర శ్రీ భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీ వాసవీ కన్యాకాపరమేశ్వరి, శ్రీ పార్వతి సమేత నగరేశ్వరస్వామి, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వార్ల నగరోత్సవము.**

**తేది : 12-04-2025 శనివారం రాత్రి గం. 8-00 లకు : శ్రీ హరిహర శాంతి కళ్యాణ మహోత్సవము**

**రాత్రి గం. 8-30 ని॥లకు ప్రసాద వితరణ**

కావున యావన్మంది భక్తులు ఈ కార్యక్రమములో పాల్గొని శ్రీ హరిహర క్షేత్ర దేవతామూర్తులను దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి తరించగోరుచున్నాము.




శిద్దా వెంకటేశ్వరరావు | శిద్దా పాండురంగారావు | శిద్దా రాఘవరావు రాష్ట్ర మాజీ మంత్రివర్యులు | బొమ్మిశెట్టి వెంకటశ్రీనివాసరావు | శిద్దా వెంకటేశ్వరరావు | శిద్దా సూర్యప్రకాశరావు | శిద్దా హనుమంతరావు | శిద్దా వెంకట హనుమంతరావు | శిద్దా సుధాకర్

## శ్రీ శిద్దా వెంకటేశ్వర్లు వెంకటసుబ్బమ్మ ట్రస్ట్, చీమకుర్తి, ప్రకాశం జిల్లా

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# మహాత్మా జ్యోతిరావుపూలే 199వ జయంతి వేడుకలు



బాపట్ల, మేజర్‌న్యూస్: విద్యతోనే మహిళలు అభివృద్ధి సాధిస్తారని గుర్తించిన గొప్ప మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే అని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, పానెల్ స్పీకర్, హెూం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమం శుక్రవారం బాపట్ల లోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద జరిగింది. మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పార్లమెంట్ సభ్యులు కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, జిల్లా అధికారులు పలువురు పుష్పమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. మహాత్మా జ్యోతిరావు పూలే త్యాగాలు మరువలేనివని పార్లమెంట్ సభ్యులు చెప్పారు. మహిళలకు విద్య అవసరం లేదని చిన్నచూపు చూసే బ్రిటిష్ పరిపాలనలో మహిళల కొరకు పూలే పాఠశాలను ప్రారంభించారని గుర్తు చేశారు. ఆయన భార్య సావిత్రిబాయి పూలే కి చదువు చెప్పి ఆమె ద్వారా తన ఇంటి నుంచి ఉద్యమాన్ని ప్రారంభించారన్నారు. మహారాష్ట్రలోని తన ఇంట్లో ప్రారంభమైన ఉద్యమం దేశవ్యాప్తంగా వ్యాపించిందని తెలిపారు. అక్షరాస్యతతోనే మహిళల అభ్యున్నతి సాధించగలరని గుర్తించి అనేక పాఠశాలలను ప్రారంభించారన్నారు. ఆనాటి ఉద్యమం సత్ఫలితాలనివ్వగా, నేడు అన్ని రంగాలలో మహిళలు పోటీ పడడం సంతోషదాయకమన్నారు. ఏప్రిల్ నెలలోనే మహనీయుల పుట్టినరోజులను ప్రభుత్వం అధికారికంగా జరపడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటి చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ అధికారిని శివలీల, ఆర్డీవో పి గ్లోరియా, ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని రాజా దెబోరా, బీసీ, ఎస్సీ సంఘాల నాయకులు మోహన్ గౌడ్, చారువాక, తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావుపూలే జయంతి వేడుకలో తాండ్ర



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు జ్యోతిరావు పూలే ధర్మపత్ని సావిత్రీ బాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనమైన నివాళి తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, బాపట్ల జాయింట్ సెక్రటరీ ఆసోది రామకృష్ణా రెడ్డి, సీనియర్ మాజీ సైనికులు సిహెచ్ వి కృష్ణా రావు, పసుపులేటి ప్రసాద్, వల్లూరి భావన్నారాయణ, రుక్మధరారావు, డి వెంకటేశ్వర్లు, పర్వత రెడ్డి రామాంజనేయులు, కోకి ధర్మా రెడ్డి మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## పూలేకు నివాళులర్పించిన బిజెపి శ్రేణులు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: అంటారనితనాన్ని నిర్మూలించుటకు అలుపెరగని పోరాటం చేసి అణగారిన వర్గాలకు విద్యను అందించడం ద్వారా వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దవచ్చని సమాజంలో వున్న అసమానతలు విద్య ద్వారా మాత్రమే పారద్రోలగలమని అహర్నిశలు కృషి చేసిన ఉన్నత వ్యక్తి మహాత్మా జ్యోతీరావు పూలే అని బాపట్ల పట్టణ బీజేపీ అధ్యక్షుడు బ్రహ్మాండం బాల నారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షుడు మామిడి రమేష్ కుమార్, బాబూ నాగేంద్ర, కొట్రా రామకృష్ణ, నాళం నరేష్, గుగ్గిలం శ్రీను, తురగా గోపి, వల్లూరి భావనారాయణ, బాలాజీ, రూరల్ మండలం అధ్యక్షులు నక్కా పేరిరెడ్డి, కొమ్మినేని సూర్యనారాయణ, నాగేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## పూలేకు నివాళులర్పించిన జనసేన నాయకులు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మహాత్మా జ్యోతిరావు పూలే 199 వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం బాపట్ల జనసేన నాయకులు, విన్నకోట సురేష్, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజానికి పూలే అందించిన సేవలు ఎనలేనివని మహారాష్ట్రలో జన్మించిన కుల వ్యతిరేక కార్యకర్త, రచయిత, ఆలోచనా పరుడు సామాజిక సంస్కర్త జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల అధ్యక్షుడు గోట్టిపాటి శ్రీకృష్ణ, బాపట్ల నియోజకవర్గ జనసైనికులు పసుపులేటి మహేష్, విష్ణుమొలకల చంద్రమోహన్, సంగీత ఏసోబు, అంకిరెడ్డి అనూష్, కంచర్లపల్లి నరేంద్ర, దండుప్రోలు కిషోర్, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు




అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే 198 వ జయంతి సందర్భంగా స్థానిక రోటరీ కార్యాలయం లో పూలే చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, డాక్టర్ దేవపాలన, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, అన్నంగి సుబ్బారావు, అంజాద్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## విద్యావనరుల కార్యాలయానికి బీరువా బహుకరణ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: తల్లిదండ్రులు మృతి చెందిన తర్వాత వారి జ్ఞాపకార్ధములు పదిమందికి ఉపయోగపడేలా వారి కుటుంబ సభ్యులు మంచి పని చేయాలని ఆలోచన కొందరికే ఆ ఆలోచనలు వస్తాయని దీనికి ఉదాహరణ కుర్రా కిరణ్, రాజ్యలక్ష్మి దంపతులే కాక వీరిరువురు ఉపాధ్యాయులు అని ఎంఈఓ శేష గోపాలం అన్నారు. ఈ సందర్భంగా నిజాంపట్నం గ్రామానికి చెందిన కీర్తిశేషులు కుర్రా గోవర్ధన్ వారి కుమారుడు కిరణ్ కోడలు రాజ్యలక్ష్మి వీరు మండలంలోని ప్రస్తుతం రాజ్యలక్ష్మి ఎంపీపీ ఎస్ బాలవారిపాలెంలో, కుర్రా కిరణ్ గాజువాదిపాలెం పాఠశాలలో సెకండ్ గ్రేడేడ్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి కి తల్లి తండ్రి ,కిరణ్ కి అత్త,మామ, అయినా గండు బోయిన సావిత్రమ్మ, సత్యనారాయణ జ్ఞాపకార్థం నిజాంపట్నంలోని మండల విద్యా వనరుల కార్యాలయానికి శుక్రవారం బీరువాను బహుకరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ శేషగోపాలం వారిరువురిని అభినందించారు.

## బహిరంగ వేలంపాట



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా నిజాంపట్నం మండలంలోని ముత్తుపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ సీతారామ స్వామివారి దేవస్థానమునకు సంబంధించిన ముత్తుపల్లి గ్రామం సర్వేనెంబర్ 105,112/1 లో 9 ఎకరాల 91 సెంట్లు చెరువుభూములకు సంబంధించి ఈనెల 17వ తేదీన ముందస్తు క్యాష్ కౌలు చెల్లించు లాగాను 5 సంవత్సరాల కాల పరిమితికి బహిరంగ వేలంపాట జరుగబడుతుందని దేవస్థానం కార్యనిర్వాహన అధికారి ఎం. నాగయ్య శుక్రవారం తెలిపారు. ఆసక్తి గలవారు 50 వేలు ముందుగా డిపాజిట్ చెల్లించి బహిరంగ వేలం పాటలో పాల్గొనవలసిందిగా ఆయన కోరారు. వివరాల కొరకు 9603322656 నెంబర్ కి ఫోన్ చేసి వివరాలు సేకరించవచ్చునని ఆయన అన్నారు.

## మొక్కజొన్న మోడు గుచ్చుకుని వ్యక్తి మృతి



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: మొక్కజొన్న మోడు గుచ్చుకుని వ్యక్తి మృతి చెందిన సంఘటన బూతుమల్లి గ్రామం లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పల్లెకోన గ్రామానికి చెందిన జుజ్జవరపు భాస్కరరావు(60)గురువారం వ్యవసాయ పనుల నిమిత్తం బూతుమల్లిలో మొక్కజొన్న కండెలు మోస్తుండగా మొక్కజొన్న మోడు బీర్జాలలో గుచ్చుకుని పడిపోయాడు. విషయాన్ని గ్రహించిన తోటి కూలీలు 108 వాహనంలో తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించగా, వైద్యశాలలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఈ మేరకు వేమూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రవి కృష్ణ తెలియజేశారు.

## సుబ్బరావమ్మ వర్ధంతి సభలో తాండ్ర



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మాజీ సైనికుల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి తల్లి పుట్టా సుబ్బరావమ్మ మొదటి వర్ధంతి సందర్భంగా బాపట్ల మండలం పోతురాజు కొత్త పాలెం గ్రామంలో జరిగిన సంస్మరణ సభా కార్యక్రమంలో పాల్గొని పుట్టా సుబ్బరావమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. నివాళులు అర్పించిన వారిలో సుంకర శేషగిరిరావు, తోట దుర్గా రావు, ఆసోది రామకృష్ణా రెడ్డి, పువ్వాడ యల్లమంద, సిహ్ వి కృష్ణా రావు, బక్క రామకృష్ణా రెడ్డి, డి వెంకటేశ్వర్లు, రుక్మధర రావు, బాలా వెంకట కృష్ణా రెడ్డి, బసివి రెడ్డి, కోకి ధర్మా రెడ్డి, నాగరాజు మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం అవార్డుకు ఎంపికైన మురళీమోహన్



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: వివిధ రంగాల్లో సమాజ హితువు కోసం పాటుపడిన వారికి ఇచ్చే అవార్డును భట్టిప్రోలు మండలం వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు గుర్రం మురళీమోహన్ కు కృతి ఫౌండేషన్ ఇవ్వనున్నట్లు తెలిపారు.ఫౌండేషన్ స్థాపించి ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గుర్రం మురళీమోహన్ ను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఇటీవల కృష్ణానది వరద ల సమయంలో ఏపీ ఎస్ ఎస్ టి ఎఫ్ పోరం తరుపున లంక గ్రామాల్లో ఉన్న విద్యార్థిని,విద్యార్థులకు చేసిన సేవా కార్యక్రమాలు గుర్తింపుగా అవార్డు దక్కిందన్నారు.ఈ అవార్డ్ ప్రధానో ఉత్సవాన్ని ఏప్రిల్ 13న చీరాలలోని మున్సిపల్ బాలుర హైస్కూల్లో రోటరీ క్లబ్ నందు అందజేయడం జరుగుతుందనివారు తెలిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అరుణ కుమారి,వాకా హరిప్రసాద్,కుర్ర రామారావు,ఎస్టేట్ బాబు, కుటుంబరావులు మురళి మోహన్ కు అభినందనలు తెలియజేశారు.

## ఎంఆర్‌సి కార్యాలయానికి వాటర్ కూలర్ వితరణ



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల విద్యావనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారులు పులి లాజర్,నీలం దేవరాజ్, ఎంపీపీ(బిఆర్) పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ హుస్సేన్ తదితరుల సమక్షంలో భట్టిప్రోలు బిఆర్ పాఠశాలలో ఇటీవల పదవీ విరమణ చేసిన గొడవర్తి మల్లికార్జునరావు,పెరుగుతున్న వేసవి ఎండల దృష్ట్యా ఎం ఆర్ సి.స్టాఫ్ వినియోగార్థం 20 లీటర్ల సామర్థ్యంగల రూ 10 వేల విలువ గల వాటర్ కూలర్ కం ఫిల్టర్ ను శుక్రవారం వితరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక కె.వి హెూమియో క్లినిక్ వైద్యులు కె.శివరామకృష్ణ,పలువురు ఎమ్మార్పీలు పాల్గొన్నారు.వాటర్ కూలర్ ను విరాళంగా ఇచ్చినందుకు మల్లికార్జున రావు మాస్టారు కు ఎంఆర్పి స్టాఫ్ కృతజ్ఞతలు తెలియజేశారు.










# పేదలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

**విద్య, వైద్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత**

**జీజీహెచ్‌లో రూ 6.06 కోట్లతో 'గుండె సంబంధిత పరీక్షా కేంద్రం' ఏర్పాటు**

**'క్యాత్ ల్యాబ్'ను ప్రారంభించిన రాష్ట్ర వైద్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్**

**పేదలకు బాధ్యతగా వైద్య సేవలందించాలి: మంత్రి స్వామి**

**జిజిహెచ్ అభివృద్ధికి తన వంతు కృషి: ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన వైద్య విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు అన్నీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, వైద్య పరికరాలు ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్‌యాదవ్ తెలిపారు. శుక్రవారం ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రూ 6.06 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన గుండె సంబంధిత పరీక్షా కేంద్రము (క్యాత్ ల్యాబ్)ను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఎపి టూరిజం డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ డా. నుకసాని బాలాజీ, జనసేన ప్రతినిధి రియాజ్‌లతో కలసి ప్రారంభించారు. అనంతరం జిజిహెచ్‌లో అందిస్తున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా చేపడుతున్న పనుల పురోగతిపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్, జిజిహెచ్ అధికారులతో సమీక్షించి పలు సూచనలు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

**వైద్య, విద్యకు ప్రభుత్వ పెద్దపీట: మంత్రి సత్యకుమార్ యాదవ్**

ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన వైద్య విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు కృషి చేస్తున్నట్లు




తెలిపారు. ఎన్టిఆర్ వైద్య సేవల ద్వారా పేద ప్రజలకు రూ 25 లక్షల రూపాయల వరకు వైద్య సేవలు అందించడం జరుగుచున్నదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయడం జరుగుచున్నదని, ప్రివెంటివ్ మెడిసన్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ నియోజక వర్గాల్లో 100 బెడ్స్‌తో అన్నీ మౌలిక సదుపాయాలతో మల్టీ స్పెషాల్టీ ఆసుపత్రుల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. టీచింగ్ హాస్పిటల్స్‌పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం జరుగుచున్నదన్నారు. ప్రవేటు ఆసుపత్రుల్లో చేయలేని కొన్ని శస్త్రచికిత్సలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో చేస్తున్నట్లు మంత్రి అన్నారు. ప్రవేటు ఆసుపత్రుల కంటే ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందుతున్నదని ప్రజల్లో భావన కలిగేలా వైద్యులు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పవిత్రమైన వైద్య వృత్తిలో ఉండి ప్రజలకు వైద్య సేవలందించడంలో వైద్యులు అంకిత భావంతో పనిచేయాలన్నారు.





**వైద్యులు బాధ్యతగా పేదలకు వైద్య సేవలు అందించాలి: మంత్రి స్వామి**

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులతో ఉన్నప్పటికీనీ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్ళితే మెరుగైన వైద్యం అందింది అనే భావన ప్రజల్లో ఏర్పడేలా వైద్యులు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేషెంట్స్ చాలా పేద కుటుంబాల నుండి వస్తుంటారని, వారికి మెరుగైన వైద్య సేవలందిస్తే, ఆయా కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేవారౌతారన్నారు. రిమ్స్‌లో సానిటేషన్, సెక్యూరిటీ సేవలు మెరుగుపడాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి ఆసుపత్రి సుపరింటెండెంట్ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

**రిమ్స్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి: ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**

ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న వైద్య సేవలపట్ల ప్రజల్లో భరోసా కల్పించి వారి మెరుగైన వైద్యం అందించాల్సిన భాధ్యత వైద్యులపై వుందని, అందుకనుగుణంగా వైద్యులు పనిచేయాలన్నారు. రిమ్స్ అభివృద్ధికి ఒంగోలు శాసన సభ్యునిగా తన వంతు కృషి చేస్తానన్నారు. మంచి వాతావరణంలో వైద్య సేవలు అందేలా పారిశుధ్య ఏర్పాట్లపై దృష్టి చారించాల్సిన అవసరం ఉందని ఆయన జిజిహెచ్ సుపరింటెండెంట్‌కు సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను మంత్రి తిలకించారు. అనంతరం మంత్రి సత్య కుమార్ యాదవ్ రిమ్స్ ఆవరణంలో వైద్య విద్యార్థులతో కలసి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సుపరింటెండెంట్ డా. జమున, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏడుకొండలు, జిజిహెచ్ వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పూలే జయంతి

బాపట్ల మేజర్ న్యూస్: ప్రతి ఇంటి నుంచి పారిశ్రామికవేత్తలు రావాలనే సీఎం కలలు సాకారం అవుతున్నాయని బాపట్ల పార్లమెంట్ సభ్యులు, ప్యానెల్ స్పీకర్, హోం వ్యవహారాల స్టాండింగ్ కమిటీ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ చెప్పారు. బీసీ సంక్షేమ శాఖ, కార్పొరేషన్ల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కాపు కళ్యాణ మండపంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి జరిగింది. మహాత్మా జ్యోతిరావుపూలే చిత్రపటానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు పలువురు పుష్ప మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. తొలుత వేడుకల ప్రారంభ సూచికగా పార్లమెంట్ సభ్యులు, జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు, బుడా చైర్మన్‌లు జ్యోతి వెలిగించి వేడుకలను ప్రారంభించారు. వేడుకలలో భాగంగా రూ.10.25 కోట్లు విలువ చేసే 412 యూనిట్లను ప్రజాప్రతినిధులు, అధికారుల చేతులమీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్ రాష్ట్రంలో పాలన సాగిస్తుందని బాపట్ల పార్లమెంట్ సభ్యులు అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివక్షత, అంటరానితనంపై ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ప్రజల సంక్షేమం కొరకు చేపట్టిన ఉద్యమాలతో ప్రజలే పూణే రాజు పాలనలో జ్యోతిరావుపూలేకి మహాత్మా అనే గొప్ప బిరుదుతో సత్కరించారన్నారు. సమాజ హితం కొరుతూ పనిచేశారన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందన్నారు. దీంతో కేంద్రం నుంచి ఏపికి పుష్కలంగా నిధులు వస్తున్నాయన్నారు. దేశంలో సాంఘిక సంస్కరణలు తెచ్చిన మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త అని జిల్లా కలెక్టర్





జె.వెంకటమురళి తెలిపారు. సమాజం అభ్యున్నతికి పాటుపడిన గొప్ప నాయకులు పూలే చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. బీసీల అభ్యున్నతి కోసం జ్యోతిరావు పూలే చేసిన కృషి వెలకట్టలేనిదని శాసనమండలి సభ్యురాలు పోతుల సునీత చెప్పారు. కులవివక్షత, అంటరానితనం నిర్మూలనపై ఆయన చేపట్టిన పోరాటాలు వర్ణించలేనివన్నారు. బీసీల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. బీసీల ఐక్యతే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారిని శివలీల, మాజీ శాసనసభ్యులు చీరాల గోవర్ధన్ రెడ్డి, బిసి నాయకులు శంకరరావు, జయప్రకాష్ నారాయణ, వీరరాఘవయ్య, జి శ్రీనివాసరావు, కె వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# జమిలితోనే దేశం ప్రగతిపథం

**2034 నాటికి జమిలి ఎన్నికలు నిర్వహించాలని ప్రతిపాదనలు**

**'వన్ నేషన్-వన్ ఎలక్షన్' సదస్సులో మంత్రి సత్యకుమార్ యాదవ్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో 'వన్ నేషన్ – వన్ ఎలక్షన్' కార్యక్రమంలో ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు శాసన సభ్యులు బీఎన్ విజయ కుమార్‌తో కలిసి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. రాష్ట్రాల అసెంబ్లీలతో పాటు పార్లమెంట్‌కు ఒకేసారి ఎన్నికలు జరగాల్సిన ఆవశ్యకత, ప్రయోజనాలు, పరిణామాల గురించి నా అభిప్రాయాలు పంచుకున్నాను. 'ఒకే దేశం – ఒకే ఎన్నిక' ఈనాటిది కాదు. స్వాతంత్ర్యం వచ్చాక చాలా ఏళ్ల పాటు దేశమంతా ఒకేసారి ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత రాజకీయ అస్థిరత వల్ల దేశంలో ఎక్కడో ఒకచోట ఏవో ఎన్నికలు జరుగుతూనే వచ్చే పరిస్థితి ఏర్పడింది. దీని ప్రభావం దేశాభివృద్ధిపై పడింది. ఈ క్రమంలోనే మళ్ళీ 'ఒకే దేశం– ఒకే ఎన్నిక'పై నలభై ఏళ్ల కిందటే చర్చ మొదలైందన్నారు. జీవన్‌రెడ్డి కమిటీ నుంచి తాజాగా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కమిటీ వరకు నివేదికలు ఇచ్చాయి. 'జమిలి' ఎన్నికల నిర్వహణ వల్ల ఎదురయ్యే ప్రశ్నల్లో మొదటిది వ్యయం. 2019 సార్వత్రిక ఎన్నికలకు అయిన ఖర్చు రూ.60 వేల కోట్లు. గత ఎన్నికలకు అయిన ఖర్చు రూ లక్షా 30 వేల కోట్లు, అంటే రూ.65 వేల కోట్లు పెరిగిందన్నారు. అలాగే రాజకీయ పార్టీలకు అయ్యే లక్షల కోట్ల ఖర్చు అదనం. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల అనవసర వ్యయం తగ్గించొచ్చు, ఆ డబ్బును ప్రజా సంక్షేమం కోసం వాడుకోవచ్చునని తెలిపారు. నిజానికి రెండో సార్వత్రిక ఎన్నికల సమయంలోనే కేరళలో







కమ్యూనిస్టు ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత ఎలక్షన్లలో తమిళనాడులో అన్నాదురై పార్టీ అధికారంలోకి వచ్చింది. దీని వల్ల ఆయా రాష్ట్రాల హక్కులకు ఎలాంటి ఇబ్బందీ రాలేదు. సమాఖ్య స్ఫూర్తి దెబ్బతినలేదు. 'వన్ నేషన్ వన్ ఎలక్షన్'పై అనుమానాల్ని, అపోహల్ని తొలగించి ప్రజలందరి సమ్మతితోనే జమిలి ఎన్నికలు నిర్వహించాలనేది ప్రధానమంత్రి మోదీ ప్రయత్నమని వివరించారు. అందులో భాగంగానే 'ఒకే దేశం– ఒకే ఎన్నిక' గురించి ప్రజలందరికీ అవగాహన కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 2034 నాటికి జమిలి ఎన్నికలు నిర్వహించాలనే ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు.

# బలహీనవర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, బలహీన వర్గాల మార్గదర్శకుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాం జనేయ స్వామి తెలిపారు. శుక్రవారం జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని రైల్వే రోడ్లో జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర మారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ పాల్గొన్నారు. ముందుగా రైల్వే రోడ్లో ఏర్పాటుచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి స్వామి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు సమాజంలో గుర్తింపు లభించాలని సుమారు 200 సంవత్సరాల క్రితమే పోరాటం చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని మంత్రి తెలిపారు. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర మారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ కూడా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేల్పుల సింగయ్య, మండల ప్రధాన కార్యదర్శి చీమకుర్తి కృష్ణ చైతన్య, నాయకులు మించల బ్రహ్మయ్య, సన్నిబోయిన మాలకొండయ్య, పార్లమెంట్ లీగల్ సెల్ విభాగం అధ్యక్షులు సన్నిబోయిన శ్రీనివాసులు నాయుడు, తెలుగుదేశం పార్టీ, జనసేన, భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయానికి ఏపి హైకోర్టు జడ్జీలు




పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగళాముఖి అమ్మవారి ఆలయానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఏ హరిహరనాథ శర్మ, జస్టిస్ వై లక్ష్మణరావు ఆలయానికి విచ్చేసి అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వారికి వేద ఆశీర్వచనం జరిపించి అమ్మవారి జ్ఞాపికతో సత్కరించామని ఆలయ కార్యనిర్వహణాధికారి జి నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

## అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు



నగరం, మేజర్ న్యూస్ :మండల కేంద్రమైన నగరంలో వేంచేసియున్న ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్పస్వామి జన్మదిన వేడుకలు నిర్వహించారు. శుక్రవారం తెల్లవారు ఝామునుంచే పడిపూజ, పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించి అన్నప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో పద్యాల రామకోటేశ్వరరావు, నల్లూరు శ్రీమన్నారాయణ ఆచార్యులు, పూషడపు ప్రతాప్, జుజ్జూరు బాబు గురుస్వామి, డప్పు శ్రీను గురుస్వామి, జంజనం హేమశంకరరావు, చింతల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశేష కృషిచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నాను అన్నారు. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారని, స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంస్కర్త జ్యోతిరావు పూలే సమసమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ప్రతిఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. పూలే ఆశయ సాధనకు పునరంకితం కావడమే మనం ఆయనకు అర్పించే ఘన నివాళిలని డాక్టర్ లక్ష్మి అన్నారు.

## జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు




కనిగిరి, మేజర్‌న్యూస్: ఏపీటీఎఫ్ కనిగిరి జోనల్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ కనిగిరి జోన్ నాయకులు ఏ హజరత్ రెడ్డి, కేవీ సుబ్బయ్య, పీ.మాల కొండయ్య, కే.రామ్మోహన్, షేక్ హుస్సేన్, ఎన్.రమేష్ బాబు, జి.రామకృష్ణ, ఇండ్ల ప్రసాద్, పెన్నా వెంకటేశ్వర్లు, ఎం రాములు, యం రామారావు, పి.గోపాలకృష్ణ, ఎన్వి నారాయణ, కెవి భాస్కర్ రెడ్డి, జె.మధు, గూడల హరిబాబు, రిటైర్డు ఉపాధ్యాయులు జి.శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం



అమృతలూరు(భట్టిప్రోలు) మేజర్ న్యూస్: అమృతలూరు గ్రామంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు శుక్రవారం మండల తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనంద బాబు మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గంలో మనం అనుకున్న దానికంటే కూడా సభ్యత్వ నమోదు ఎక్కువ చేశారన్నారు.అందుకు ముందుగా మిమ్మల్ని అభినందిస్తున్నానన్నారు. జాతీయ తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ప్రతి 60 మంది ఓటర్లకు కుటుంబ సాధికార సారధులను నియమించుకోవాలని,రాబోయే రోజుల్లో గ్రామ,మండల,జిల్లా, రాష్ట్రస్థాయి,అన్ని కమిటీలను నియమించుకోవాలన్నారు.ఈ కమిటీలలో ఎవరికైనా పదవి కావాలనుకునేవారు తప్పనిసరిగా కుటుంబ సాధికార సారధిగా ఉండాలని తెలిపారు.అలా ఉంటేనే వారికి పదవి అనేది ఇవ్వడం జరుగుతుందన్నారు.నాయకులు ప్రతి ఒక్కరూ ఇది గమనించుకొని కె ఎస్ ఎస్ లను వీలైనంత త్వరగా పూర్తిచేసి అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు బూత్, యూనిట్,క్లస్టర్ ఇంచార్జిలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంగు యోగిరెడ్డి దశదినకర్మకు హాజరైన మంత్రి గొట్టిపాటి



అద్దంకి, మేజర్‌న్యూస్: కొత్తరెడ్డిపాలెం మాజీ సర్పంచ్ సంగు యోగిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా శుక్రవారం దశదిన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరై యోగిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వచ్చిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్థానికులతో పలు విషయాలపై చర్చించారు. నామ్ రహదారి శాంతినగర్ నుండి కొత్త రెడ్డిపాలెం కు రాకపోకలకు వీలుగా ఎస్కేప్ వాగుపై వంతెన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయిస్తానని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా బిసి భవన నిర్మాణానికి స్థలాన్ని చూసినట్లయితే నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. మంత్రి వెంట కరి పరమేష్, చాగంటి రాజేంద్ర, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మానం స్వాములు, తదితరులు ఉన్నారు.,

## తుంగభద్ర డ్రెయిన్‌పై వంతెనకు శంకుస్థాపన



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలం అలకాపురం గ్రామ పంచాయతీ లోని ఎస్టీ కాలనీ నందు తుంగభద్ర కాల్వ మీద ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం నుండి ఎంపీ తీసుకువచ్చిన నిధులు 9 కోట్ల 13 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించబోయే వంతెన శంకుస్థాపన కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని భూమి పూజ నిర్వహించిన బాపట్ల పార్లమెంట్ సభ్యులు, లోక్ సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన రెడ్డి, అధికారులు, పెద్ద ఎత్తున కూటమి నాయకులు, బావుడా చైర్మన్ చలగల రాజశేఖర్, రాష్ట్ర బీసీ సంఘం నాయకుడు తాతా జయప్రకాష్ నారాయణ, మండల కన్వీనర్ మహమ్మద్ అబ్జల్, గుంటుపల్లి తులసి కుమారి, గ్రామ సర్పంచ్ మంతెన గంగరాజు, లక్కం రాజు వెంకటపతి రాజు, మహమ్మద్ ఖాసిం, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.తమ సమస్యను విన్నవించిన వెంటనే స్పందించి కేంద్రం నుండి వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎంపీ కృష్ణప్రసాద్ కి గ్రామస్తులు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## రైతులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ



బల్లికురవ, మేజర్‌న్యూస్: రాయితీ వ్యవసాయ పనిముట్లతో అన్నదాతకు ఆర్థిక చేయూత లభిస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. బాపట్ల జిల్లా బల్లికురవ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ప్రజా వేదిక మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజా వేదిక ద్వారా వచ్చిన విజ్ఞప్తులును వెంటనే పరిష్కరించాలని అక్కడికక్కడే సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. స్థానిక రైతులకు వ్యవసాయ పరికరాలను మంత్రి గొట్టిపాటి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు ఎంతో ఉపయుక్తమైన ఆదరణ పథకాన్ని రద్దు చేసిందని గుర్తు చేశారు. ఉపాధి హామీ చట్టంలోనూ అవినీతికి పాల్పడిన వైసీపీ నేతలు పేదల నోళ్లు కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ఆదరణ పథకాన్ని పునరుద్ధరించిందన్నారు. అదే విధంగా ఉపాధి హామీ చట్టాన్నీ పటిష్టంగా అమలు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో కూటమి నేతల తో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.


## కోన ప్రీమియర్ లీగ్ విజేత చిన్నపులుగువారిపాలెం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం నర్రావారిపాలెం గ్రామంలో గత కొన్ని రోజుల నుంచి జరుగుతున్న కోన ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం ముగిసింది. చిన్న పులుగువారిపాలెం జట్టు నర్రవారిపాలెం జట్టుపై 4 పరుగులు తేడాతో విజయం సాధించింది. దీంతో మొదటి బహుమతిని కైవసం చేసుకుంది. మొదటి బ్యాటింగ్ చేసిన చినపులుగువారిపాలెం జట్టు నిర్ణీత 10 ఓవర్లకు 103 సాధించారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన నర్రవారిపాలెం జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 101 పరుగు సాధించారు. ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్ ఆఖరికి విజయం చిన పులుగువారిపాలెం జట్టును వరించింది. మూడవ బహుమతిని పేరలి జట్టు సాధించింది. ఈ టోర్నమెంట్లో మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా ఆట్ల ఉర్లరెడ్డి, బెస్ట్ బ్యాట్స్మెన్ గా పేరలికి చెందిన జోసెఫ్, బెస్ట్ బౌలర్ గా శశి, బెస్ట్ ఆల్ రౌండర్ గా యల్లావుల వంశీకృష్ణ వ్యక్తిగత బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఎంపీపీ యారం వనజ, మండల కన్వీ నర్ ఏడుకొండలు, పిట్టలవానిపాలెం కన్వీనర్ లీల శ్రీనివాస్ రెడ్డి, బండ్లమ్మ తల్లి దేవస్థానం మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మార్పు బెనర్జీ, మార్పు రత్నం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ టోర్నమెంట్ కు మొదటి బహుమతిని ప్రముఖ వ్యాపారవేత్త, భవిష్యత్తు నాయకుడు కోన నిఖిల్, రెండవ బహుమతిని మార్పు బెనర్జీ, మూడో బహుమతి యల్లావుల శ్రీనివాసరావు అందజేశారు. అలాగే వ్యక్తిగత బహుమతులను నర్రా సుబ్బారావు, మరక రాజు, నర్ర గోపి, మరక మాధవ గోపి, నర్రా నాగరాజు అందజేశారు. డబ్బుకూటి పృథ్వీరాజ్ అక్కల వెంకయ్య స్వామి యల్లవుల మణికంఠ, యల్లావుల అంకమ్మ, నర్ర మణికంఠ వ్యవహరించారు.

# బడుగుల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే

బల్లికురవ,మేజర్‌న్యూస్: సామాజిక సంస్కరణలకు నాంది పలికిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కొనియాడారు. శుక్రవారం జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బల్లికురవలో కూటమి నేతలతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు.



స్త్రీల అభ్యున్నతికి,స్త్రీ విద్యకు పూలే కృషిచేశారని తెలిపారు. రాష్ట్రంలో కనీసం 20శాతం (30లక్షల) కుటుంబాలను పేదరికం నుండి గట్టెక్కించాలనే లక్ష్య సాధన దిశగా ముందుకు ప్రణాళికలు రూపొందించారని సమాజంలో ఉన్నత శిఖరాలకు చేరుకున్న ధనవంతులు, దాతృత్వం కలిగిన వారి సాయంతో పేదలు సామాజికంగా,ఆర్థికంగా ఎదగడానికి ఉపకరించేలా ప్రోత్సహిస్తున్నారని పేదరిక నిర్మూలనకు ఇది ఓ చక్కటి ఆదర్శవంతమైన కార్యక్రమమని మంత్రి గొట్టిపాటి అన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: తాసిల్దార్ కార్యా లయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు స్థానిక అధికారులు రాజ కీయ నాయకులు దళిత నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి తాసిల్దార్ సువర్ణ కుమారి పూలమాల పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్‌రావు, కనిగిరి నియోజకవర్గం ఎంఆర్పిఎస్ ఉపాధ్యక్షులు జేపీ రాజ్ మాదిగ, టిడిపి నాయకులు కొండు భాస్కర్ రెడ్డి, శేఖర్, అద్దంకి నారాయణ, ఒంగోలు శ్రీనివాస్, తాతపూడి స్టాన్లీ కుమార్, ఆర్ఐ రాజ్యలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, గౌతమి, వీఆర్వోలు శివప్రసాద్, రసూల్, రవిశంకర్, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### వెలిగండ్లలో మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: స్థానిక అంగన్వాడి కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ వారి ఆధ్వర్యం లో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమం లో తాతపూడి మేరీ, ఉషశ్రీ, నారాయణమ్మ, ఈశ్వరమ్మ, కృప, ఆదిలక్ష్మి, రమాదేవి, చెంచుకుమారి, సుబ్బలక్ష్మి, అంగన్వాడీ సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### పొదిలిలో మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి



పొదిలి, మేజర్‌న్యూస్: మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి శుక్రవారం స్థానిక బిజెపి పార్టీ కార్యాల యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు యుద్ధం మహేష్, ప్రధానకార్యదర్శి ఖాదర్ భాష, షేక్ రఫీ, భార్గవ్ నాయుడు, దిబ్బరెడ్డి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### చీమకుర్తిలో ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక చీమకుర్తి పోలీస్ స్టేషన్ వద్దనున్న జ్యోతిరావు పూలే విగ్రహంకి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి దుడ్డు వెంకటరావు,చీమకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ కొత్రపు రాఘవ, ప్రజా కళా మండలి రాష్ట్ర కార్యదర్శి జే కోటి, కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య,, బిసి సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తులమల్లికార్జున్, ఖాదర్ బాషా, ఆశ్రమం ఫౌండర్ షైక్ ఖాదర్‌బాషా, ఎరుకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్య క్షుడు, అణగారిన కులాల ఐక్య వేదిక వ్యవస్థాపకులు పేరం శ్రీనివాసరావు, దేవరకొండ దుర్గారావు, బీసీ నాయకులు తెల్లమేకల గాంధీ, ఎమ్మార్పీఎస్ నాయకులు బొక్కా దేవిడ్ రాజు, బక్కా రత్నం ,బీసీ నాయకులు చింతక్రింది అశోక్, మాజీ సర్పంచ్ వేమా చినకోటేశ్వరరావు, కె.యన్.పి. యస్ మండల కార్యదర్శి పులగర కొండలు, సభ్యులు గంటన పల్లి పోతురాజు,పుత్తూరు శ్రీనివాసరావు, వేమా బ్రహ్మయ్య,వేమా వెంకట్రావు, బత్తుల శ్రీనివాస రావు, కాకుమాను శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, చింతలపాలెం యలమంద బాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యం : మంత్రి గొట్టిపాటి



సంతమాగులూరు మేజర్ న్యూస్ : గ్రామస్థాయిలో విద్యను అభివృద్ధి చేస్తే తద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు మండలంలోని ఏల్చూరు గ్రామంలో సుమారు రెండు కోట్ల నిధులతో నిర్మించనున్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయానికి ఆయన భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకొని రాష్ట్రంలో కస్తూర్బాగాంధీ బాలిక పాఠశాలలను నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు బాలిక విద్యకు ప్రాధాన్య ఇచ్చేందుకు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కస్తూరిబా పాఠశాలకు నిధులను మంజూరు చేస్తున్నారని ఆయన తెలిపారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలలో బాలికలకు నాణ్యమైన విద్యతోపాటు మౌలిక సదుపా యాలు కల్పించడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలి పారు.కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి. సంతమా గులూరు మార్కెట్ కమిటీ చైర్మన్ తేల్ప్రోలు రమేష్‌బాబు చేవూరి వాసు రెడ్డి దుద్దేల చినగాలయ్య అట్లా పెద్ద వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నియోజకవర్గంలో ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటు చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలోని ప్రతీ నియోజక వర్గంలో ఒక ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేయాలని, అందుకు సంబంధించిన భూమిని గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ప్రకాశం భవన్‌లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో పరిశ్రమలకు చెందిన వివిధ రాయితీలకు 293 క్లెయిమ్‌కు గాను 6 కోట్ల 44 లక్షల రూపాయలను మంజూరు చేశారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా అనుమతుల కోసం అప్లై చేసిన వివిధ శాఖలకు చెందిన 861లో 841 అనుమతులను మంజూరు చేశారు. పిఎంఈజీపీ పథకం అమలులో ప్రకాశం జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉంది. పథకంలో లబ్ధిదారులు ఎలాంటి పరిశ్రమలు నెలకొల్పుతు న్నారో వాటి మీద కలెక్టర్ సమీక్షించారు.



## ఎమ్మెల్యే దామచర్లకు శ్రీకృష్ణదేవరాయ సత్కారం

ఒంగోలు, మేజర్‌న్యూస్ :తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి కార్యవర్గం ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్‌ను శుక్రవారం నాడు ఆయన కార్యాలయంలో కలిసి శాలువా, జ్ఞాపిక పుష్పమాలతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపింది. ఈ సందర్భంగా ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఉగాది కవితా మహోత్సవాలను నిర్వహిస్తున్న శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవాసమితి బృందాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సేవాసమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు, నాగభైరవ కళా పీఠం అధ్యక్షులు డాక్టర్ ఆదినారాయణ, సింహాద్రి జ్యోతిర్మయి, నాళం నర్సమ్మ, బీరం అరుణ, తూము రాజేష్, పసుపులేటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సత్యకుమార్‌యాదవ్‌ను మర్యాదపూర్వంగా కలసిన స్వర్ణగీత



పొదిలి, మేజర్ న్యూస్: ఒంగోలు రిమ్స్ హాస్ప టల్లో నూతనంగా ఏర్పాటు చేసిన యాంజియోగ్రామ్ మెషిన్ ని ప్రారంభించడానికి హాజరైన ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ను శుక్రవారం ఏపి మెడికల్ కౌన్సిల్ మెంబెర్ డాక్టర్ స్వర్ణ గీత మర్యాదపూర్వకంగా కలి శారు. పుష్పగుచ్చం అంద జేసి అభినందనలు తెలిపారు. వీరితోపాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల శ్రీనివాసులు. పొదిలి పట్టణ తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఖాసిం, పీవీ సురేష్‌బాబు, చల్ల హరి ఉన్నారు.

## పలువురిని పరామర్శించిన మంత్రి గొట్టిపాటి



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని వల్లాపల్లి గ్రామంలో శుక్రవారం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటించి పలువురిని పరామర్శించారు. ముందుగా గ్రామంలో షేక్ ఖాసింవలి ఇటీవలే గుండె సమస్యతో మరణించగా వారి నివాసానికి వెళ్లి ఖాసింవలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గొట్టిపాటి అంజయ్య సతీమణి అన్నపూర్ణ ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మండల నాయకులు గ్రామ నాయకులు, టిడిపి కార్యకర్తలు ఉన్నారు.


## బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ముండ్లపాడు రోడ్డులోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. వారితో పాటు వారి సోదరులు కృష్ణ కిషోర్ రెడ్డి, పట్టణ తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం



కొండెపి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఎన్నికల అధికారి ఆంధ్రప్రదేశ్ వారి ఉత్తర్వుల మేరకు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్, ప్రకాశం జిల్లా వారి ఆదేశముల మేరకు శుక్రవారం 110-కొండెపి అసెంబ్లీ నియోజకవర్గము పరిధిలోని అన్ని మండలాలకు సంబందించిన పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో అందరూ అసిస్టెంట్ ఎలెక్టోరల్ అధికారులతో ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఎ.కుమార్ అధ్యక్షతన కొండెపి తహశీల్దార్ కార్యాలయం నందు పొలిటికల్ పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ఓటర్లకు ఆధార్ అనుసంధానం కొత్తగా నమోదు చేయవలసిన ఓటర్లను గుర్తించి వారితో ఫారం 6 అప్లై చేయించడం అదేవిధంగా సదరు పోలింగ్ స్టేషన్ పరిధిలో ఎవరైనా మరణించిన వారిని గుర్తించి వారిని ఓటరు లిస్టు నుండి తొలగించుటకు ఓటరు లిస్టు నందు గల ఓటర్ల విషయంలో ఏదైనా తప్పులు ఉన్న ఒక చోట నుండి మరొక చోటుకు ఓటును బదిలీ చేసుకోవాల్సి వచ్చినచో వాటిని ఫారం 8 ద్వారా అప్లై చేయించు విషయంలో బిఎల్ఓలకు సహకారం అందించాలని తెలియజేశారు. అలాగే 1200 ఓటర్లు కంటే ఎక్కువగా గల పోలింగ్ కేంద్రాలు, 2 కి.మీ కంటే ఎక్కువ దూరం గల పోలింగ్ కేంద్రాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవలసి ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండపి, మర్రిపూడి, టంగుటూరు, జరుగుమల్లి మండలాలకు సంబంధించిన అసిస్టెంట్ ఎన్నికల అధికారులు, తహశీల్దార్లు ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ పి.సురేఖ, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ డి.వెంకటేశ్వరరెడ్డి, అన్ని మండలాలకు సంబంధించిన పొలిటికల్ పార్టీ ప్రతినిధులు సిపిఐ(యం), ఆర్.లక్ష్మి సిపిఐ, టి.కృష్ణారెడ్డి టిడిపి, చంద్రశేఖర్ సిపిఐ(యంయల్), ఎస్.నతీష్ ఐఎన్‌జి, జి.పోలయ్య ఐఎన్‌సి తదితరులు, ఎన్నికల ఆపరేటర్లు పాల్గొన్నారు.

## మండేలలో మగ్గిన పొగాకునే వేలానికి తీసుకురావాలి



టంగుటూరు, మేజర్‌న్యూస్: పొగాకు రైతులు మండేలలో మగ్గిన పొగాకు నేబేల్లు కొట్టుకొని వేల మనకు తీసుకొని రావాలని పొగాకు బోర్డు రీజనల్ మేనేజర్ లక్ష్మణరావు పేర్కొన్నారు. స్థానిక పొగాకు బోర్డులో పొగాకు వేలం ప్రక్రియను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్‌కి అనుగుణంగా రైతులు పొగాకు బేళ్ళను వేలానికి తీసుకురావాలని తెలిపారు. బేళ్ల అమ్మకానికి తెచ్చే సమయంలో తేమ, వేడి లాంటివి లేకుండా చూసుకోవాలని తెలిపారు. ప్రస్తుత మార్కెట్ దృష్ట్యా తెలపరి పొగాకు, నీళ్ల కట్టిన పొగాకును తీసుకురావద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలం నిర్వహణ అధికారి అట్లూరి శ్రీనివాసరావు, పొగాకు రైతులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు జ్యోతిరావుపూలే



పామూరు, మేజర్‌న్యూస్: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, స్త్రీ విద్య కోసం పాటుపడిన జ్యోతిరావు పూలే ఆదర్శప్రాయుడని తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. టిడిపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు డోలా శేషాద్రి ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఉన్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, సయ్యద్ అమీర్ బాబు, షేక్ హాజీ గౌస్, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), షేక్ గౌస్ బాషా, యిర్రి కోటిరెడ్డి, ఆవుల రమణమ్మ, గుత్తి మహేష్, మోబిన మౌలాలి, మండ్ల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మధుసూదన్ యాదవ్

ఉలవపాడు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ మండలంలోని చాకిచర్ల గ్రామం మిరియం శ్రీనివాసులు, సుమతి దంపతుల ఏకైక కుమా రుదు తిరుమల వివాహ వేడుకల్లో శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు మిరియం తిరుమల, వసంత లక్ష్మిలను ఆయన ఆశీర్వదించారు.

## 14న గుంటి గంగమ్మ తిరునాళ్ల

**- ప్రభల నిర్వాహకులతో సిఐ వై.రామారావు**



తాళ్లూరు, మేజర్‌న్యూస్: జిల్లాలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ గుంటి గంగమ్మ తిరునాళ్ల జాతరకు ఈనెల 14న వచ్చే భక్తులకు భద్రత కల్పించి విజయవంతంగా నిర్వహించాలని సిఐ వై.రామారావు అన్నారు. గంగమ్మ తల్లి జాతర సందర్భంగా మండలంలోని నాయకులకు శుక్రవారం శాంతి భద్రతలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం గంగమ్మ జాతరను విజయవంతంగా నిర్వహించినట్లు ఈ సంవత్సరం కూడా అలానే విజయవంతం చేయాలని ఇది ప్రతి ఒక్కరు బాధ్యత అని ఆయన తెలిపారు. దేవస్థాన పరిసరాలను పరిశీలించారు. సిఐ వై.రామారావు, మండల ఎస్సైలు ఎస్ మల్లికార్జున రావు, కె.కమలాకర్, మురళితో పాటు ఆలయ ఈవో జి.వాసు, ఆలయ చైర్మన్ గురుబ్రహ్మం ఆర్‌వి ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు తూము వెంకట సుబ్బారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు పోశం మధు సూధన్ రెడ్డి, ఐవి సుబ్బారెడ్డి, సర్పంచులు కోట శివలక్ష్మి రామిరెడ్డి, చిమట సుబ్బారావు, పులి ప్రసాద్ రెడ్డి, గంగమ్మ తల్లి దేవస్థానం మాజీ చైర్మన్ కె.శ్రీనివాసరావు, నియోజకవర్గ సాంస్కృతిక విభాగం అధ్యక్షులు జక్కుల రామకృష్ణ, ప్రచార విభాగం అధ్యక్షులు యత్తపు మధు సూధన్ రెడ్డి,గుజ్జుల యోగిరెడ్డి, గుజ్జుల వెంకటేశ్వర రెడ్డి (గోల్డ్),అనిల్ రెడ్డి, గోపు శ్రీనివాస్ రెడ్డి, గుజ్జుల తిరపతిరెడ్డి, పల్లెబోయిన శ్రీనివాసరెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేట నిషేధిత సమయాన్ని కచ్చితంగా పాటించాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: సముద్ర చేపల సంతతోత్పత్తికి, వాటి సంతతి పెరుగుదలకు సముద్ర మత్స్యసం పద ను సుస్థిర పరచుటకు 2025-26 సంవత్సరమునకు ఏప్రిల్ 15 తేది నుండి 14 మే వరకు (మొత్తము 61 రోజులు) వరకు సముద్రము యందు యాంత్రిక, మోటారు పడవలచే వేట నిషేధ కాలమును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము అమలు పరచినదని మత్స్యశాఖ అభివృద్ధి అధికారి షేక్ కౌసర్ తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ రేపల్లె మండలం లో నిషేధి త కాలంలో సముద్రంలో మోటా రు పడవల వారు వేట చేయకూ డదని. బోటు యజమా నులు తమ పడవలకి కలర్ కోడింగ్ ప్రకారము పసుపు బునుగు రంగులు వేయించని యడల వేట నిషేధ సమయంలో కాక ఇతర సమయ ముల లో కూడా వారికి ఆయిల్ సబ్సిడీ నిలిపి వేయ డమే కాకుండా, లైసెన్సు రద్దుచేసి, మత్స్యకార వేట నిషేధ కాల భృతికి కూడా అర్హులు కారని కావున రేపల్లె మండల బోటు ఓనర్లు అందరు ప్రభుత్వ ఉత్తర్వులను పాటించాలని ఆమె తెలిపారు.

## నిషేధిత బీటీ పత్తి విత్తనాల నిల్వలపై ఉన్నతాధికారుల తనిఖీలు



అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ నిషేధించిన బీటీ పత్తి విత్తనాల నిల్వలపై పట్టణంలోని నాలుగు విత్తనాల షాపుల్లో రాష్ట్ర స్థాయి తనిఖీ బృందం సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ బాల భాస్కర్, వ్యవసాయాధికారి జి మోహన్ శుక్రవారం సాయంత్రం తనిఖీ చేశారు. మొత్తం నాలుగు షాపులలో బీటీ పత్తి రకాలలో ప్రభుత్వం నిషేధించబడిన హెర్బీసైడ్ ట్రేట్ కి సంబంధించిన ప్రత్తి విత్తనాలు తనిఖీ చేయగా స్టాక్ లేకపోవడం తో మార్టూరు లో కూడా షాపు లు తనిఖీ చేసి నాలుగు శాంపిల్స్ స్వీకరించగా నెగెటివ్ వచ్చింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనేటప్పుడు తప్పనిసరిగా బిల్లు లు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్టూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డి బాలాజీ నాయక్ మాట్లాడుతూ రైతులకు అమ్మకాల సమయంలో రసీదులు ఇవ్వాలని, రిజిస్టర్ లు ఎప్పటి కప్పుడు రాయాలని , స్టాక్ వివరాలు మరియు ధరల వివరాలు కూడా అందుబాటులో ఉంచాలని డీలర్లను హెచ్చరించడమైనది. ఈ కార్యక్రమంలో అద్దంకి మండల వ్యవసాయ అధికారి కొర్రపాటి వెంకట కృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి నేత ఆర్.కె.వలి జన్మదిన వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన మండల టిడిపి సీనియర్ నాయకులు, మైనారిటీనేత ఆర్.కె.వలి జన్మదిన వేడుకలను గురువారం రాత్రి పూణే నగరంలో మండల జనసేన నాయకులు గూడంశెట్టి రవికుమార్ అధ్వర్యంలో అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు సమకూర్చిన కేక్ కుటుంబసభ్యులు అభిమానుల ఆనందోత్సాహాల మధ్య ఆర్.కె.వలి కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మండలంలో అన్నివర్గాల ప్రజల అభిమానం పొందిన ఆర్.కె.వలి రానున్న రోజుల్లో అందరి ఆశీర్వాదంతో ప్రజలకు మరింత సేవలు అందించాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.కె.వలి కుటుంబ సభ్యులు, గూడంశెట్టి రవికుమార్ బ్రదర్స్, అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలి



పామూరు, మేజర్‌న్యూస్: అంగన్ వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు, చిన్నారులకు నాణ్యమైన విద్యతో పాటు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని పడమర కట్టకిందపల్లి గ్రామంలో అంగన్‌వాడి, ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. సరుకులను పరిశీలించారు. సమయపాలన పాటిస్తూ మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. టిడిపి యువ నాయకులు మితికల నారాయణ, అంగన్‌వాడి సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడపై అవగాహన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పెద్ద దోర్నాల ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర గల అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ, సామాజిక సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ ప్రాజెక్టు సీడీపిఒ కమల కుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకు అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణ పక్వాడ కార్యక్రమాలు జరుగుతాయని, గర్భవతిగా నిర్ధారణ అయినప్పటి నుంచి బిడ్డపుట్టి రెండు సంవత్సరాలు నిండే వరకు వేయి రోజుల పాటు పిల్లలకు మంచి పౌష్టికాహారం, సంరక్షణ పట్ల గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అంజమ్మ, అంగన్వాడి టీచర్లు బి.అనూష, సునీత, అంగన్వాడి కార్యకర్తలు, హెల్పర్స్ పాల్గొన్నారు.

## రేపు నగరం కళాశాలలో మెగా జాబ్‌మేళా

నగరం, మేజర్ న్యూస్ : నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో ఈ నెల 16న వాక్-ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి, ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణలు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ఈ నెల 16 బుధవారం ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు దివీస్ లాబొరేటరీస్ వారు దివీస్ లాబ్స్‌లో ఉద్యోగాలకు కళాశాలలో వాక్-ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామన్నారు. నిరుద్యోగులు ఎస్ఎస్‌సి, ఇంటర్, బిఎస్సీలో కెమిస్ట్రీ, బీటెక్, బి ఫార్మసీ, ఎం ఫార్మసీ, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, ఎమ్మెస్సీ మైక్రోబయాలజీలో ఏదేని అర్హత కలిగి, శారీరక ధారుడ్యం, ఆరోగ్యం కలిగిన 21-25 సంవత్సరాల మధ్య వయస్సు గల వారు అర్హులని, ఎంపికైన వారికి నెలకు 15-24 వేల రూపాయిల మధ్య జీతం ఉంటుందన్నారు. ఆసక్తిగలవారు తమ బయోడేటా, విద్యార్హతల సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డు, పాస్‌పోర్టు ఫోటోతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావాలని ప్రిన్సిపల్ డాక్టర్ హరికృష్ణ కోరారు. మరిన్ని వివరాలకు మొబైల్ నెంబర్లు 9963465428, 9494609151 సంప్రదించాలని చెప్పారు.





# నేడు రామతీర్థం తిరునాళ్ల

**తిరునాళ్ళకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు**
**తిరునాళ్లకు 5 విద్యుత్ ప్రభలు.**
**అన్ని సామాజిక వర్గాలకు అన్నదాన సత్రాలు ఏర్పాటు**
**దేవస్థాన కార్యనిర్వహణాధికారి రజనీకుమారి**
**భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు: సీఐ సుబ్బారావు**

చీమకుర్తి, మేజర్‌న్యూస్: నేడు రామతీర్థం (గంగ జాతర) తిరునాళ్ల అంగరంగ వైభవంగా జరగనుంది. రాష్ట్రంలో పేరు పొందిన తిరుణాలలో రామతీర్థం తిరునాళ్ల ఒకటి. రామతీర్థం తిరునాళ్లకు జిల్లాల నలుమూలల నుంచి భారీగా భక్తులు వస్తారని దేవస్థాన అధికారులు అంచనా వేస్తున్నారు. రామతీర్థం లో గంగమ్మ జాతరకు ప్రత్యేక గుర్తింపు ఉంది. గంగమ్మ తల్లికి అన్ని వర్గాల నుంచి భక్తులు హాజరై ప్రత్యేక పూజలు జరిపి, చల్లగా చూడు తల్లి అంటూ గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి.. మ్రొక్కులు తీర్చుకుంటారు, మ్రొక్కులు తీర్చుకునేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి ట్రాక్టర్లపై భారీగా భక్తులు హాజరై మ్రొక్కులు తీర్చుకుంటారు.

**ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు**

రామతీర్థం తిరునాళ్లకు భక్తులు పోటెత్తి అవకాశం ఉండటంతో ఆర్టీసీ అధికారులు రామతీర్థం నిధిలోకి ప్రత్యేకంగా ఆర్టిసి బస్సులు నడుపుతున్నట్లు అధికారులు తెలిపారు. ఒంగోలు, పొదిలి, చీమకుర్తి తదితర ప్రాంతాల నుంచి రామతీర్థం తిరునాళ్లకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు విజ్ఞప్తి చేశారు.

**అన్నదాన సత్రాలు ఏర్పాటు**

అన్ని సామాజిక వర్గాలకు అన్నదాన సత్రాలు ఉండటం రామతీర్థం ప్రత్యేకత. రామతీర్థం తిరునాళ్లకు వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించేందుకు సత్రాలు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లును సిద్ధం చేశారు.

**5 విద్యుత్ ప్రభలు**

రామతీర్థం తిరునాళ్లకు 5 విద్యుత్ ప్రభలు రానున్నాయి. చీమకుర్తి పట్టణం నుండి మూడు, వైసీపీ నుండి ఒకటి, టిడిపి నుండి ఒకటి, జనసేన నుండి ఒకటి, ఖమ్మంపాడు టిడిపి నుంచి ఒకటి, రాజుపాలెం నుంచి టిడిపి ఒకటి విద్యుత్ ప్రభలు రానున్నట్లు సమాచారం. ఈసారి విద్యుత్ ప్రభలపై లక్షల రూపాయల ఖర్చుతో సినీనటి, టీవీ యాంకర్లతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు పోటీ పడుతున్నట్లు సమాచారం.

**భారీగా ఏర్పాట్లు**

**రజనికుమారి, దేవస్థాన కార్యనిర్వణాధికారి.**

రామతీర్థం తిరునాళ్లకు భారీగా భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. ఏర్పాట్లు చేయడం జరిగిందని దేవస్థాన, కార్యనిర్వహణాధికారి డి.రజినీ కుమారి తెలిపారు. వేసవి కావడంతో సౌకర్యార్థం షామియాలు, ఏర్పాటు చేయడం జరిగిందని ఈవో తెలిపారు. దాతల సహాయసహకారాలతో గంగమ్మ తల్లి ఆలయం, మోక్ష రామలింగేశ్వర స్వామి ఆలయం మరియు తదితరాలయాలకు భారీగా విద్యుత్ దీపాలంకరణ చేయడం జరిగిందన్నారు.

**భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు**

రామతీర్థం తిరుణాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని చీమకుర్తి సిఐఎం సుబ్బారావు తెలిపారు. అంతేకాకుండా తిరునాళ్ల ప్రాంతంలో డ్రోన్ కెమెరాలో నిఘా ఉంటుందనీ సిఐఎం సుబ్బారావు తెలియజేశారు.

## లాల్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

### 19250 రోజుల నుండి నిత్యం పేదలకు అన్నదానం



పొదిలి, మేజర్‌న్యూస్:లాల్ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న సేవలు అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి మావిళ్ళపల్లి శ్రీనివాస రెడ్డి కొని యాడారు. లాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక చిన్న బస్టాండ్ సెంటర్లోని మసీదులో నిత్యం పేదలకు అందిస్తున్న అన్నదాన కార్యక్రమంలో శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పేదలకు ఉచిత భోజన ప్యాకెట్లను అందజేశారు. లాల్ ఫౌండేషన్ ద్వారా19260 రోజుల నుండి 2,56,000 ఆహార ప్యాకెట్లు పేదలకు ఉచితంగా అందించడం అభినందనీయం అన్నారు. పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న లాల్‌ఫౌండేషన్ నిర్వాహకులను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సీఆర్పీ సుబ్బారెడ్డి, మల్లా జిలాని, లాల్ ఫౌండేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానవతా సంస్థకు ఉచిత అంబులెన్స్ కోసం పేర్ల (భవాని గ్రూప్స్) వారు రూ.5 లక్షల విరాళం



పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి లోని మానవతశాఖకు అంబులెన్స్ వాహనం కోసం రూ.5లక్షల విరాళాన్ని పేర్ల శ్రీనివాసరావు (భవాని గ్రూప్స్) అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. గతంలో ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చిన ప్రముఖ వ్యాపారి పేర్ల శ్రీనివాస్ రావును పలువురు అభినందించారు. మానవత సంస్థకు అనేక విధాల సహాయ సహకారాలు అందించిన, అందిస్తున్న పొదిలిలోని ప్రముఖ వ్యాపారస్తులు పేర్ల శ్రీనివాసరావు (భవాని గ్రూప్స్) గతంలో సంస్థ ఔన్నత్యాన్ని చాటే విధంగా ప్రకటించిన ఉచిత అంబులెన్స్ ఏర్పాటు కోసం ఐదు లక్షల విరాళాన్ని శుక్రవారం అందించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను కమిటీ వారు శాలువాతో ఘనంగా సత్కరించారు.

## రిమ్స్‌లో ఖాళీ వైద్యుల పోస్టులను భర్తీ చేయాలి

### ఆసుపత్రిలో వసతులు మెరుగు పరచాలి

### అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయాలి

### రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి సుజన్ మాదిగ వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను త్వరగా భర్తీ చేయాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌కి శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిమ్స్ ఆస్పత్రిలో క్యాన్సర్ విభాగం, ఊపిరితిత్తుల విభాగాలకు చెందిన డాక్టర్ల కొరత ఉందని, ఆ డాక్టర్లను త్వరగా భర్తీ చేయాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అదేవిధంగా ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పనకు పెద్దపీట వేయాలని, దీంతోపాటుగా జిల్లా కేంద్రమైన ఒంగోలుకు పెద్ద ఎత్తున రోగులు తరలిరావడం వారిలో ఎక్కువ ఎస్సీ, ఎస్టీ నిరుపేదలు ఉండటం ద్వారా వారికి అన్న సదుపాయం కోసం ఆసుపత్రి ఆవరణలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయాలని, మంత్రి సత్య కుమార్‌కు వినతి పత్రాన్ని అందించి, పై విషయాలను ఆయనకు వివరించారు.

## పొగాకు రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాలి

### కాంగ్రెస్ ఇన్‌చార్జ్ శ్రీపతి సతీష్ వినతి

టంగుటూరు, మేజర్‌న్యూస్:కొండేపి నియోజకవర్గంలోని పొగాకు రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాలని కాంగ్రెస్ ఇన్‌చార్జ్ శ్రీపతి సతీష్ డిమాండ్ చేశారు. ఎమ్మార్వో మురళి కొండేపి, అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అరక కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. పొగాకు బోర్డు వేలం అధికారులు ఆర్భాటంగా క్వింటాకు రూ.28వేలు మొదటి రెండు రోజుల్లో ఇచ్చి వారం తిరగకముందే రూ.24వేలకు పడిపోయిందని ఇది కేవలం దళారులకు లబ్ధి చేకూర్చే కార్యక్రమం తప్ప వేరొకటి కాదని సతీష్ విన్నవించారు. పొగాకు కొనుగోలుదారులు వేరే రాష్ట్రంలో కొనుగోలు చేస్తున్నారని అందువలన ఇక్కడ రేట్లు తగ్గాయని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఈ వ్యవహారం మీద కలెక్టర్ జోక్యం చేసుకొని పొగాకు రైతులకు క్వింటాకు రూ.28వేలు వచ్చే విధంగా చొరవ చూపాలని పొగాకు రైతులను ఆదుకోవాలని సతీష్ కోరారు. వామపక్ష నాయకులు సిపిఐ ఎంఎల్ వై చంద్రశేఖర్, సిపిఐ మండల కార్యదర్శి ఆర్.లక్ష్మి, సిపిఎంజిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రైడే డ్రైడే పై అవగాహన



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: స్థానిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని కంకణంపాడు గ్రామంలో మలేరియా సబ్‌యూనిట్ అధికారి సిహెచ్‌వి రామాంజనేయులు ఆధ్వర్యంలో దోమల నివారణ కొరకు అవగాహన కార్యక్రమం దోమల ద్వారా వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించటం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఎస్‌కే ఫిరోజ్ బాబు మాట్లాడుతూ దోమకాటు వలన మలేరియా, డెంగ్యూ, బోదకాలు చికెన్ గునియా, మెదడువాపు వ్యాధి వంటివి వచ్చునని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఫ్రైడే డ్రై డే పాటించటం వలన దోమల వృద్ధిని అరికట్ట వచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ టీ.కోటిలింగం, డిపియంఒకే ప్రసాద్ రెడ్డి, ఆరోగ్య కార్యకర్త పి.అనురాధ, యంఎల్‌హెచ్‌పి ఆర్.తిరుపతమ్మ భాయ్, ఆశా కార్యకర్త ఏ.సోలోమి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి కదిరి ఆర్థిక సహకారం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు పంచాయతీ మిట్టపాలెం ఎస్సీ కాలనీకి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన డికాలశాంతి అనే మహిళకు జీవనోపాధి వసతుల కల్పనకు కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు రూ.40వేలు, అదేవిధంగా కోవిలంపాడు గ్రామానికి చెందిన ప్రముఖులు గోను చంద్రశేఖరరెడ్డి రూ.20వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం శీలంవారిపల్లెలో కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారథి రూ.60వేలు నగదును పేదమహిళ శాంతికి అందజేసి ఇంటి నిర్మాణం ఇతర వసతులుకు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్థసారథి, కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, డి.మాలకొండయ్య, పి.తిరపతయ్య, షేక్ నాయబ్ రసూల్, శ్రీనివాసులు, మేరీ తదితరులు ఉన్నారు.

## గిద్దలూరు నుంచి చంద్రారెడ్డిపల్లె రోడ్డుకు మోక్షం



గిద్దలూరు, మేజర్ న్యూస్: గ్రామ సర్పంచ్ లక్ష్మీ ప్రసన్న భర్త రాజ భూపాల్ గత 40 సంవత్సరాల రోడ్డును గ్రామ ప్రజల శ్రేయస్సు మేరకు చేయించడం జరిగింది. ఎన్నో సంవత్సరంలో నుండి ఉన్నటువంటి గిద్దలూరు టు చంద్రారెడ్డి పల్లె పురాతన రోడ్డును ప్రస్తుతానికి గ్రావెల్ చేయించడం జరిగింది. గతంలో ఉన్నటువంటి ఇటువంటి రోడ్డు ఎన్నో చెట్ల మధ్యన పిచ్చి మొక్కల మధ్యన వెలసిన రోడ్డును శుభ్రం చేసి గ్రావెల్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, సర్పంచ్ భర్త రాజు భూపాల్, ప్రజా సంకల్పం వేదిక సాయిరంగస్వామిరెడ్డి, వులాపు ఖాదర్‌బాబు, పందనబోయిన రామరాజు, ఆల్బర్ట్ బాబు, చెన్నారాయుడు, వెంకటరమణ పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్ దొంగలించిన వ్యక్తి అరెస్ట్




పొదిలి, మేజర్‌న్యూస్: మోటార్ సైకిల్‌లను దొంగలించిన వ్యక్తిని అరెస్టు చేసి, ఏడు మోటర్ సైకిళ్లను రికవరీ చేయడం జరిగిందని ఎస్ఐ వి వేమన తెలిపారు. హెచ్‌ఎం పాడు మండలం మిట్టపాలెం గ్రామానికి చెందిన గుడిపాటి మల్లికార్జున నూడిల్ షాపు, రెస్టారెంట్లలో మాస్టర్ గా పనిచేస్తూ గంజాయి, మద్యం వంటి చెడు వ్యసనాలకు బానిసయ్యారని తెలిపారు. తనకు వచ్చే కూలీ వ్యసనాలకు సరిపోక అధిక డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ఎవరు లేని సమయంలో ఇంటి ముందు ఉంచిన మోటార్ సైకిళ్లను దొంగలించేవాడని పేర్కొన్నారు. ఈ నేపద్యంలో శుక్రవారం స్థానిక పొగాకు బోర్డు వద్ద ముద్దాయిని అరెస్టు చేసి, ఏడు మోటారు సైకిల్‌లను రికవరీ చేయడం జరిగింది ఎస్సై వేమన తెలిపారు.





# జ్యోతిరావుపూలే ఆశయాలతో సుపరిపాలన

**ఒంగోలులో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు**

**ఘన నివాళులర్పించిన మంత్రులు సత్యకుమార్, స్వామి, కలెక్టర్, ఎమ్మెల్యే దామచర్ల**

**లబ్ధిదారులకు స్వయం ఉపాధిరుణ మెగా చెక్కు అందజేత**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుల ఆశయాలను కొనసాగించడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దిశగా అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని చెప్పారు. మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా శుక్రవారం ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో బీసీ కార్పోరేషన్ అధ్వర్యంలో నిర్వహించిన వెనుకబడిన తరగతులు, ఆర్థికంగా బలహీన వర్గాలు, కాపు లబ్ధిదారులకు మెగా రుణమేళా, యూనిట్ల గ్రౌండింగ్, కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, జిల్లా కలెక్టరు ఏ.తమీమ్ అన్సారియా, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు, టూరిజం కార్పోరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, డిఆర్వో చిన ఓబులేసులతో కలిసి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ బలహీన వర్గాలకు అవసరమైన రుణాలు పంపిణీ చేయడంతో పాటు అన్ని రంగాలలో వారి అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉన్నాయన్నారు. మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ బీసీ సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జ్యోతిరావు పూలేను స్ఫూర్తిగా తీసుకుని జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధి, వ్యక్తిత్వ వికాసానికి విద్య అవసరాన్ని పూలే ఆనాడే గుర్తించారన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కూడా అదిశగానే పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. నూకాసాని బాలాజీ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధిని కాంక్షించిన పూలే, అంబేద్కర్‌ల స్ఫూర్తితో ఆయా వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఒంగోలులో బిసీ భవనం నిర్మాణానికి ఒక ఎకరం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కలెక్టరును కోరారు. ఈసందర్భంగా స్వయం ఉపాధి కోసం 671మందికి రూ 16.77 కోట్ల విలువైన రుణాల మెగా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమం ముందుగా ఒంగోలు కొత్త కూరగాయల మార్కెట్ సెంటర్‌లో ఉన్న పూలే విగ్రహానికి పూల మాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. తొలుత విద్యుత్ భవన్ వద్ద వున్న పూలే విగ్రహానికి కూడా మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రముఖులు పుష్పాంజలి ఘటించారు.

# సామాజిక చైతన్యానికి ప్రతీక జ్యోతిబాపూలే


**సింగరాయకొండలో మహాత్మా జ్యోతిబాపూలే కాంస్య విగ్రహావిష్కరణ**

**హాజరైన మంత్రులు సత్యకుమార్‌యాదవ్, డాక్టర్ స్వామి, దామచర్ల సత్య, డాక్టర్ నూకసాని**





సింగరాయకొండ, మేజర్‌న్యూస్: సింగరాయకొండ మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన శ్రీ మహాత్మా జ్యోతిబా పూలే కాంస్య విగ్రహాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాం జనేయస్వామి, ఏపి మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, ఎపి పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డా నూకసాని బాలాజీలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్



మాట్లాడుతూ ఈ కొండపి నియోజకవర్గంతో 30 సంవత్సరాల అనుబంధం ఉందని, ఈ నియోజకవర్గానికి అనేక సార్లు రావడం జరిగిందన్నారు. సామాజిక చైతన్యానికి, సమానత్వానికి శ్రీమహాత్మా జ్యోతిబా పూలే ప్రతీక అన్నారు. అట్టడుగు వర్గాలు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి, వారి జీవితాల్లో చైతన్యం నింపడానికి వారు జీవితాంతం కృషి చేయడంతో పాటు అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింద న్నారు. మంత్రి స్వామి మాట్లాడుతూ నాటి సమాజంలోని సాంఘిక దురాచారాలపై పోరాటం చేసిన మహనీయులు మహాత్మా జ్యోతిబాపూలే అన్నారు. కూటమి ప్రభుత్వం సామాజిక న్యాయానికి కట్టుబడి పని చేస్తోందని, చట్ట సభల్లో బీసీలకు 33% రిజర్వేషన్లకు కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. ఎపి మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, ఎపి పర్యటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ సమసమాజ స్థాపనకు సత్యశోధక సమాజాన్ని ఏర్పాటు చేసి తన తుది శ్వాస ఉన్నంతవరకు సంఘ సంస్కరణలకే తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గం ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ హరిహర క్షేత్రంలో అట్టహాసంగా వార్షికోత్సవ వేడుకలు

**-వేదపండితుల మంగళ శాసనాలలో వేడుకలకు అంకురార్పణ**

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా సుధీర్‌కుమార్ దంపతులు, శిద్దా బాలాజీ దంపతులు, శిద్దా సురేష్ దంపతులు**

**భక్తిశ్రద్ధలతో శ్రీఅయ్యప్పస్వామి మహాపడి భజన**







చీమకుర్తి,మేజర్‌న్యూస్: శ్రీహరిహర క్షేత్రం ప్రతిష్ఠించి 18ఏళ్లు పూర్తి చేసుకొని 19వ వార్షికోత్సవంలోకి అడుగు పెట్టిన సందర్భంగా ఆగమ విశారద కృష్ణశర్మ బృందం ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం వార్షికోత్సవ వేడుకలు తొలిరోజు ఘనంగా నిర్వహించారు. వేదపండితుల నిర్వహణలో గోపూజ, బ్రాహ్మణ అనుజ్ఞ జ్యోతి ప్రజ్వలన, మహా గణపతి పూజ, క్షేత్ర ప్రతిష్ఠిత దేవతామూర్తులకు పంచ వింశతి కలశ స్నపన అనంతరం తత్త దేవతా మూల మంత్ర హవన పూర్వకముగా ప్రాయశ్చిత్త హోమములు నిర్వహించారు. మహాగణపతి, విష్వక్సేన ఆరాధనలు, పుణ్యాహవాచన, పంచగవ్యప్రాసన మార్జనలు,రక్ష సూత్ర ధారణ,ఆచార్య రుత్విజవరణలు,విహిత మంటపార్చన, మృత్సంగ్రహణము, అంకురారోహణ, ప్రధాన దేవతా వాహనాదులు, సర్వతో భద్ర మండప ఆవాహన, ప్రధాన కలశ స్థాపన,అగ్నిమథన, అగ్ని ప్రతిష్ఠ,శ్రీ చక్ర నవర్చన, మహా విద్యా పారాయణ, చండి సప్తసతి పారాయణ హవనాదులు, శ్రీ సుదర్శన మన్యు సూక్త హవనాదులు నిర్వహించారు. తొలుత ఆలయ అర్చకులు, వేద పండితులు శిద్దా రాఘవరావు దంపతులకు మంగళ వాయిద్యాలు, వేద మంత్రాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం శిద్దా రాఘవరావు దంపతులు కుటుంబ సభ్యులతో కలసి క్షేత్రంలో కొలువైఉన్న సర్వ దేవతా మూలవిరాట్టులకు విశేష పూజలు నిర్వహించారు.

**వైభవంగా అయ్యప్పస్వామి అష్టాదశ సోపాన పడిపూజ**

మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా పాండురంగారావు దంపతులు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ప్రముఖ వేద పండితులు ఆగమ విశారద కృష్ణశర్మ నిర్వహణలో అయ్యప్పస్వామిమహాపడి పూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ హరిహర క్షేత్రం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో వార్షికోత్సవానికి విచ్చేసిన భక్తులకు, ఉచితబస్, అన్నదాన సంతర్పణ నిర్వహించారు.




# వెట్టిచాకిరి బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: వెట్టిచాకిరికి గురైన బొబ్బర్లంక ఎస్టీ కాలనీ కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకునేలాగా చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి చిక్కాల మణిలాల్ కోరారు. కూలీలను అమ్ముకాలు,కొనుగోళ్లు చేసినా అందరికీ శిక్షలు పడేలాగా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్ట ప్రకారం కేసు నమోదు చేసేలాగా పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని రేపల్లె ఆర్డీవో ఎన్.రామలక్ష్మి కి సిపిఎం పార్టీ, కెవిపిఎస్,ఐద్వా సంఘాలుగా వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మణిలాల్ మాట్లాడుతూ రెవిన్యూ డివిజన్ అధికారిగా పూర్తిస్థాయి విచారణ చేసి బొబ్బర్లంక ఎస్టీ కాలనీలో 46 కుటుంబాల్లో ఉన్నవాళ్ళ పూర్తి వివరాలు సేకరించి,వెట్టిచాకిరి చేయించుకుని కూలీలను అమ్ముతున్నారు. దీనితో సంబంధం ఉన్న అందరి మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కింద కేసులు నమోదయ్యేలాగా పోలీస్ శాఖ వారికి ఆదేశాలు ఇవ్వాలి కూలీలను అమ్మకాలు, కొనుగోలు చేసింది చెన్ను.అశ్వేశ్వరరావు ఒక్కతనే కాదు చెన్ను.కోటేశ్వరరావు, చెన్ను.వెంకటేశ్వరరావు చెన్ను.ఏసేసు అందరి మీద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పుడు తక్షణం బొబ్బర్లంక ఎస్టీ కాలనీ నుండి వెట్టిచాకిరి గురైన కుటుంబాలకు పునరావాసం కింద జీవనపరిణామాలు మెరుగుపడటానికి ప్రభుత్వం తక్షణ సహాయం కుటుంబానికి 2 లక్షల రూపాయలు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం ద్వారా పథకాలు పొందటానికి అవసరమైన అని డాక్యు మెంట్స్ కూడా ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం, కెవిపిఎస్,ఐద్వా నాయకులు డి.అగస్టిన్, కే. నాంచారమ్మ, కె.ఆశీర్వాదం, జి.దానియేలు, కె.వి లక్ష్మణరావు, జి.ధర్మరాజు, వై.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యవేదిక ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు



అద్దంకి, మేజర్‌న్యూస్: మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి కార్యక్రమాన్ని ఏపీ ఎస్సీ ఎస్టీ బీసీ అండ్ మైనారిటీస్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బంగ్లా రోడ్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అద్దంకి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు, రిటైర్డ్ ఆర్డిఓ ఉబ్బ దేవ పాలన, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ తాళ్లూరి బాబురావు, ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పసుమర్తి చిన్న కోటయ్య, పాదయాత్ర రోశయ్య, షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నక్క కాంతారావు, ఐక్యవేదిక ట్రెజరర్ చెన్నుపల్లి నాగేశ్వరరావు, బీఎస్పీ అద్దంకి నియోజకవర్గ కన్వీనర్ మంద జోసెఫ్, కొమ్మలపాటి బుజ్జిబాబు, జై భీమ్ బండారు చంటిబాబు, మంచు హనుమంతరావు, జ్యోతి డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సై శివకుమార్‌ను కలసిన జనసేన నాయకులు

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ఆదేశాలు మేరకు చందోలు పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న వెంకట శివకుమార్ ను పిట్టలవానిపాలెం మండల జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలసి సన్మానించి అభినందనలు తెలిపారు. పిట్టలవానిపాలెం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు హుస్సేన్ బేగ్ (దాదా), రఫీ, ఆలీ, అన్సారి, సద్దాం, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

## రేష్మకు సన్మానం



బాపట్ల, మేజర్‌న్యూస్: జాతీయ కబడీ క్యాంపుకు ఎంపిక అయిన షేక్ రేష్మను మున్సిపల్ హైస్కూల్లో శుక్రవారం బాపట్ల కబడ్డీ క్లబ్, మున్సిపల్ హై స్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. హైస్కూల్లో పాఠశాల పీడీ కత్తి శ్రీనివాసరావు పర్యవేక్షణలో శిక్షణ పొంది, బీహార్లో నిర్వహించు జాతీయ క్యాంపస్ లో పాల్గొని అనంతరం బహ్రెయిన్ దేశంలో పోటీలలో భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహిస్తుంది. కార్యక్రమంలో పీడీ కత్తి శ్రీనివసరావు, డి ఎస్ డి ఓ పాల్ , శైలజ, పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు విన్నకోట సత్య ప్రసాద్, కె. సత్యనారాయణ, తోట రామాంజనేయులు, గంట శివశంకర్, ఖాజా ఖాన్, శ్రీరామ శర్మ, డాక్టర్ పి.సి సాయిబాబు, నాగేశ్వరరావు, ఎం సాయికుమార్, రేష్మ తల్లిదండ్రులు షేక్ జాన్ బాషా, షేక్ కరిమునిషా తదితరులు పాల్గొన్నారు.

## 80 మంది రైతులకు గడ్డి పెంపకం యూనిట్లు మంజూరు

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలంలో 80 మంది రైతులకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గడ్డి పెంపకం యూనిట్లు మంజూరు చేయడం జరిగిందని ఎంపీడీవో బి సింగయ్య తెలిపారు. రైతులు తమపొలంలో పశువుల మేత కోసం గడ్డి పెంచుకునేందుకు ఒక్కొక్కరికి రు.33000 లు ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందన్నారు.

## సిబ్బంది పనితీరుతో ఆర్టీసీ మనుగడ: చెంగల్‌రెడ్డి




అద్దంకి, మేజర్‌న్యూస్: ఆర్టీసీలో పని చేసే సిబ్బంది పనితీరు ఆధారం గానే సంస్థ మనుగడ ఆధారపడి ఉంటుందని ఆర్టీసీ కార్యనిర్వాహక సంచాలకులు (ఈడీ) టి చెంగల్ రెడ్డి అన్నారు. పల్నాడు జిల్లా నరసరావుపేట నుంచి ఒంగోలు వెళుతూ మార్గమధ్యలో అద్దంకి డిపోను శుక్రవారం సందర్శించారు. ఆర్టీసీ సిబ్బంది, గ్యారేజి సిబ్బందితో మాట్లాడారు. ప్రతి కార్మికుడు తన సొంత సంస్థలాగా పని చేసినపుడు మాత్రమే అటు అదాయం, ఇటు ఇంధన పొదుపు సాధ్యమవుతుందన్నారు. ప్రయాణీకుల్లో గల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సురక్షిత గమ్యస్థానం వైపు సిబ్బంది అడుగులు వేయాలన్నారు. పూర్వకాలంలో అద్దంకి డిపో లాభాల్లో నడిచిందని, కాలక్రమంలో ఆదాయం సన్నగిల్లుతున్నట్లు దస్త్రాలను బట్టి తెలుస్తుందన్నారు. కాలం చెల్లిన బస్సులను తొలగించి ఆధునిక సదుపాయాలు కలిగిన నూతన బస్సులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆయన వెంట సీసీ వెంకటరమణ, డిపో మేనేజరు బెల్లం రామ్మోహనరావు, ఉపమేనేజరు మహబూబీ తదితరులు పాల్గొన్నారు. గ్యారేజిలో పని చేసే ఇద్దరు సిబ్బందిని ఈడీ పుష్పగుచ్ఛంతో అభినందించారు.

## 26న విశ్రాంత ఉద్యోగుల సంఘం ఎన్నికలు



అద్దంకి, మేజర్‌న్యూస్: విశ్రాంత ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఈనెల 26వ తేదీ జరుగుతాయని బాధ్యులు షేక్ మస్తాన్, పుట్టంరాజు శ్రీరామ చంద్రమూర్తి, మారం కోటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఉదయం విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయం వద్ద ఎన్నికల నోటిఫికేషన్ పత్రాన్ని వారు ఆవిష్కరించారు. తాలూకా యూనిట్ పరిధిలోని అద్దంకి, జే పంగులూరు, కొరిశపాడు మండలాలకు చెందిన 1160 మంది విశ్రాంత ఉద్యోగులు ఓటర్లుగా నమోదై ఉన్నారు. వారంతా 26వ తేదీ ఉదయం పట్టణంలోని గీతామందిరం వద్ద సమావేశమై నూతన కమిటీని ఎన్నుకుంటారు. ఎన్నికల అధికారులుగా యర్రగుంట కృష్ణమూర్తి,యావీ. గోపాలరావు, టీ.వీరాంజనేయులు వ్యవహరిస్తారు. పాలకమండలిలో అధ్యక్షులు, అసోసియేట్ అధ్యక్షులు-2, ఉపాధ్యక్షులు 4, ప్రధానకార్యదర్శి, ఆర్గనైజింగ్ కార్యదర్శి, కార్యదర్శులు-3, కోశాధికారి పదవులకు అభ్యర్థులను ఎన్నుకుంటారు. ఉదయం 10-12 వరకు నామినేషన్ల స్వీకరణ, 12-1 గంట వరకు ఉప సంహరణ, ఎన్నికలు అవసరమైతే మధ్యాహ్నం 1 నుంచి మూడు గంటల వరకు నిర్వహిస్తారు. అనంతరం లెక్కింపు జరిపి తొలి సమావేశం జరుపుతామని విశ్రాంత ఉద్యోగుల సంఘం బాధ్యులు తెలిపారు.

## వేసవిలో మంచినీరు మజ్జిగ అందించడం అభినందనీయం



రేపల్లె, మేజర్‌న్యూస్: వేసవి తాపాన్నిదృష్టిలో ఉంచుకొని పాదచారులకు మంచినీరు మజ్జిగ అందించడం అభినందనీయమని ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ ఉమామహేశ్వర్ అన్నారు. శుక్రవారం రేపల్లె ఎల్ఐసి బ్రాంచ్ ఆవరణలో పట్టణ ఆదర్శ వేదిక సాంబశివరావు సౌజన్యంతో మజ్జిగ మంచినీళ్లు అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎదుటి వ్యక్తికి సాయం చేసే విధంగా తమ ప్రయాణాన్ని కొనసాగించాలని కోరారు. దేశ ఆర్థిక వ్యవస్థ ను అభివృద్ధి చేయడంలో ఎల్ఐసి పాత్ర గుర్తించదగినదన్నారు. ఎల్ఐసి ద్వారా ఎందరికో ఉపాధి కలుగుతుందని తమ నగదును భద్రపరచుకొనడానికి ఎల్ఐసి ఒక ఆర్థిక సంస్థని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఏజంట్ల సంఘం నాయకులు గరికపాటి వేంకటేశ్వర రావు ,బసవ రాజు , పట్టణ ఆదర్శ వేదిక కార్యదర్శి యడ్లపల్లి కిషోర్ బాబ, అధ్యక్షులు బి .వి.మోహన రావు, సభ్యులు కె. ఆనంద రావు, సాయి కృష్ణ మాచార్యులు, కె నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ శక్తిని వెలికితీసిన మహోన్నతుడు జ్యోతిరావుపూలే



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: స్త్రీ శక్తిని వెలికి తీసిన మహోన్నతుడు జ్యోతిరావు పూలే అని రాష్ట్ర వైసిపి అధికార ప్రతినిధి వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ వరికూటి అశోక్ బాబు తెలిపారు.జ్యోతిరావు పూలే198వ జయంతి సందర్భంగా వైసీపీ కార్యాలయంలో కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుక ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ అంటరానితనం,కులవ్యవస్థ నిర్మూలనతో పాటుగా ప్రతి స్త్రీ చదువుకోవాలని స్త్రీ శక్తిని వెలికి తీసి తన భార్యను విద్యావంతురాలుగా మార్చి తద్వారా మహిళోద్ధరణకు కృషి చేసిన మహత్ముడు,జ్యోతిరావు పూలే అని అశోక్ బాబు కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గొప్ప సామాజిక ఉద్యమకర్త జ్యోతిరావుపూలే



కర్లపాలెం, మేజర్ న్యూస్.మహనీయులను స్మరిద్దాం వారి ఆశయ సాధనకు కృషి చేద్దాం అని కర్లపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇనకొల్లు పోలీసు రావు అన్నారు. శుక్రవారం జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులుఎం ఇందుమతి, డి ఎల్ ప్రసన్న లక్ష్మి, సబీనా, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## పూలే గొప్ప సామాజిక ఉద్యమకారుడు



రేపల్లె, మేజర్‌న్యూస్: పూలే గొప్ప సంఘసంస్కర్త బడుగు బలహీన వర్గాల అభ్యున్నతక ఎంత కృషి చేశారని ఆర్డీవో రామలక్ష్మి అన్నారు. శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 19వ జయంతి వేడుకలను స్థానిక కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిఐఓఎస్ దుర్గారావు, సీనియర్ అసిస్టెంట్ బి విజయేంద్రరావు, ఉద్యోగులు ప్రణయ్, ప్రకాష్, ప్రసాద్, మహేష్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితుడికి సాయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో ఇటీవల అగ్నిప్రమాదం జరిగి సర్వం కోల్పోయిన సాంబయ్య కు వంట సామాగ్రి ,దుస్తులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిదిగా జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి పాల్గొని అందజేశారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగాఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ మస్తాన్ (ఆర్మీ సుబేదార్),టీడీపీ యూనిట్ నాయకులు మాడా శ్రీనివాసరావు, మునిపల్లే చిన్న,షేక్ ఇబ్రహీం, రియాజ్ బేగ్ ,బాపట్ల శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## వృద్ధులకు, అగ్నిబాధితునికి చేయూత



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రతినెల పదిమందికి చేయూతనిద్దాంబి చైతన్య పరుద్దాంలో భాగంగా కరుణ జీవన్ మినిస్ట్రీస్ నల్లమోతువారిపాలెం లో చేయూత కార్యక్రమాన్ని నిర్వహించింది.దీనిలో భాగంగా అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన రాచూరి సాంబయ్య కు బియ్యం, రెండు జతల బట్టలు, వంట సామాగ్రి, నిత్యవసర సరుకులను అందజేశారు. తదుపరి అక్కడ ఉన్న గిరిజన వృద్ధులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కరుణ జీవన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులుపోలీసు రావు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని బొంత సామ్యూల్ త్యాగరాజ్ సహకారంతో నిర్వహించామని చెప్పారు. ఈ సందర్భంగా సింగపూర్ లో ఉంటున్న త్యాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయులు బి విజయకుమార్, కరుణ జీవన్ మినిస్ట్రీస్ సభ్యులు తుమ్మ కొండలు, వడ్లమూడి సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## పూలేకు భారతరత్న ప్రకటించాలి: మేధ శ్రీనివాసరావు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: మహాత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు శుక్రవారం నాడు సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా శాఖ కార్యాలయము (మేధ కాలేజీ ప్రాంగణము) నందు జరుపుకొనబడినవి. అతిథులు అంజుమన్ కమిటీ బాపట్ల అధ్యక్షులు అబ్దుల్ రహీం జానీ స్థానిక విలియం బూత్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దాసరి శ్యామ్ లివింగ్ స్టన్ లు జ్యోతిబాపూలే పటానికి పూల మాలలు అలంకరించి తదుపరి కేకు కోయడం జరిగింది. రహీం జానీ మాట్లాడుతూ జ్యోతి బా పూలే ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపారని ఈ సందర్భంగా చల్లని నీటిని ఉచితంగా పంపిణీ చేసే చలి వేంద్రం నిర్వహిస్తూ ఎంతో సేవ చేస్తున్నారని కొనియాడారు ప్రిన్సిపాల్ శ్యామ్ లివింగ్ స్టన్ తన సందేశంలో సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా శాఖ అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్నన పొందు తున్నదని అభినందించారు. ఈ కార్యక్రమంలో అంజు మన్ కమిటీ ఉపాధ్యక్షులు బాజీ వలి కార్యదర్శి అబ్దుల్ కరీం వేము విల్సన్ సమాజవాది పార్టీ నాయకులు మోర్ల చిన్న వెంకటేశ్వరరావు కాండ్రు శరత్ కుమార్ లంబు సాంబయ్య యాదవ్ బోయిన సూరిబాబు యాదవ్ బసవయ్య ఎల్ఐసి ప్రసాద్ రావు గండికోట వెంకట్రావు ఎం మరియ బాబు తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప సామాజిక సంస్కర్త మహాత్మ జ్యోతిరావుపూలే



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: స్థానిక భట్టిప్రోలు మండల పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపీపీ దావూరి లలిత కుమారి,ఎంపీడీవో ఎస్.వెంకట రమణలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎంపీపీ దావూరి లలిత కుమారి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అనునిత్యం పోరాడిన గొప్ప సామాజిక సంస్కర్త అని కొనియాడారు.జ్యోతిరావు పూలే మరియు అతని భార్య సావిత్రిబాయి పూలే మనదేశంలో అట్టడుగు వర్గాల బాలికల కోసం మొదటి పాఠశాల లను స్థాపించి మహిళా విద్యకు మార్గదర్శకులు గా నిలిచారన్నారు. ఒక తోటమాలి కుటుంబంలో పుట్టి, ఆనాడు సమాజంలో కుల వివక్షతో అనేక అవమానాలు ఎదుర్కొని,ఆ అసమానతలను తొలగించటానికి కుల వ్యతిరేక ఉద్యమాన్ని గట్టిగా సమర్థించి శూద్రులకు సమాన స్వేచ్ఛ హక్కును కల్పించడానికి పోరాటాలు చేశారని గుర్తు చేశారు. బాల్య వివాహాలు అతి సాధారణంగా ఉన్న ఆనాటి రోజుల్లో ముసలి భర్త చనిపోయి వితంతువులుగా ఉన్న అనేకమంది బాలికలకు పునర్వివాహాలు చేయించి గొప్ప సంస్కర్తగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో కార్యాలయ ఏవో సిహెచ్.జలజ, పంచాయతీరాజ్ ఏఈ సేతు రామచంద్రరావు,నాయకులు డి.మల్లేశ్వరరావు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మోదేపల్లి వాటర్ స్కీంనకు విద్యుత్తు సరఫరా



అద్దంకి, మేజర్‌న్యూస్: మండలం లోని మోదేపల్లి గ్రామానికి చెందిన వాటర్ స్కీమునకు 24 గంటల విద్యుత్ సరఫరా కొరకు నూతముగా 2.6 కి.మి. 11 కె.వి లైను వేయటం పూర్తయినట్లు ఆ శాఖ ఈఈ నల్లూరి మస్తాన్ రావు తెలిపారు. గ్రామంలో ఆర్ డి ఎస్ ఎస్ పథకంలో భాగంగా జరుగుతున్న విద్యుదీకరణ పనులను గురువారం ఈ ఈ నలుగురు మస్తాన్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ శాఖామంత్రి గతములో మోదేపల్లి గ్రామములో రహదారులు శంఖుస్థాపన సందర్భముగా ఇచ్చిన ఆదేశాల అనుగుణముగా గ్రామమునకు నిరంతర మూడు ఫేసుల విద్యుత్ సరఫరా చేయుటకు నూతనముగా మూడు 100 కె.వి.ఏ మరియు ఒక 63 కె.వి.ఏ పరివర్తకములు, తదనుగుణముగా నూతన ఎల్ టి లైన్లు ఏర్పాటు చేయటం పూర్తయిందన్నారు. మోదేపల్లి వాటర్ స్కీమునకు 24 గంటల విద్యుత్ సరఫరా కొరకు నూతముగా 2.6 కి.మి. 11 కె.వి లైను వేయటం కూడా పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామములోని పాత మరియు పాడు కాబడిన స్తంభాలను తొలగించి నూతన స్తంభాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందు కొరకు సుమారుగా 46 లక్షలు వ్యయం చేయటం జరిగినదని ఈ ఈ తెలిపారు. ఈ కార్యక్రమములో శాఖ ఉప కార్య నిర్వాహక ఇంజనీరు ముప్పాళ్ళ దామోదరం, రూరల్ ఏ ఈ శివప్రసాద్, గ్రామస్తులు భీమని శ్రీనివాస రావు, భీమని ప్రసాద్, నర్రా వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ




పామూరు, మేజర్‌న్యూస్: అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జాతీయ మహాసభల గోడపత్రికను శుక్రవారం సిపిఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పోతల ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ మే 15వ తేదీ నుంచి 18వ తేదీ వరకు తిరుపతి నగరంలో మహాసభలు జరుగుతున్నాయన్నారు. దేశ నలుమూలల నుండి జాతీయ మహాసభలో యువత పాల్గొంటారని, 29 రాష్ట్రాల నుండి జాతీయ మహాసభలకు ప్రతినిధులుగా హాజరవుతారన్నారు. మే 15వ తేదీ వేలాది మంది యువతతో ర్యాలీ, బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మహాసభలకు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు బి.రామాంజనేయులు, గౌతమ్, ముజాఫ్, ఇర్ఫాన్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యాలయంలో పూలే జయంతి వేడుకలు



పామూరు, మేజర్‌న్యూస్: మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు శుక్రవారం వైసీపీ కార్యాలయంలో నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి, షేక్ చాంద్ బాషా, నాయబ్ రసూల్, అంబటి కొండారెడ్డి, షేక్ సలీం, తాతపూడి రాము, దండు నారాయణ రెడ్డి, సూరిపోగు మాల్యాద్రి, గజ్జెల శేషి రెడ్డి, షేక్ రసూల్, షేక్ నాగూర్ బాషా, చింతలపూడి మల్లిఖార్జున రెడ్డి, షేక్ రసూల్ ఖాన్, కోడూరి లక్ష్మీనారాయణ రెడ్డి, మితికల బాలకృష్ణ, పాలేటి ప్రేమ్ కుమార్, షేక్ కాలేషా, పోలుబోయిన నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

టంగుటూరు, మేజర్‌న్యూస్: నేడు శనివారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు 33కెవి టంగుటూరు విద్యుత్ సబ్ స్టేషన్‌లో లైన్ల మరమ్మతుల కారణంగా, విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. 33/11కెవి రాయవారిపాలెం, పరిధిలోని గ్రామాలు, టంగుటూరు టౌన్, పాపుకుదురు, రాయవారిపాలెం 33/11 కెవి ఎం.వెలగపూడి పరిధిలోని గ్రామాలు అనంతవరం, ఆలకూరపాడు, వెలగపూడి, తాళ్ళపాలెం గ్రామాలలో విద్యుత్ సరఫరా ఉండదని రైతులందరికీ తెలియచేశారు.

## సామాజిక సంఘసంస్కర్త పూలే



రేపల్లె, మేజర్‌న్యూస్: సామాజిక అసమానతలుపై పోరాటంలో అగ్రగణ్యుడు మహాత్మా జ్యోతిరావుపూలే అని ఆర్టీసీ డిపో మేనేజర్ సునీల్ కుమార్ అన్నారు. రేపల్లే ఏపీఎస్ఆర్టీసీ డిపోఆవరణలో పాల్గొని జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళు టలర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్టిఐ వీరభద్ర రావు, ఏ ఎమ్ ఎఫ్ సమతా రాణి, డిపో ఉద్యోగులు ఆకు రాతి రంగనాథ్,కె. బ్రహ్మరాజు,వి శ్రీనివాస్, షేక్ ఫాతి మా, జి.శ్రీనివాసరావు, వెంకట్ నారాయణ, వి.సాంబశి వరావు అహమ్మదీయ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ డైరెక్టర్ సయ్యద్ తాహిర్ అహమ్మద్, వెంకటేశ్వరావు మాస్టారు,గ్యారేజీ ట్రాఫిక్, సెక్యూరిటీ, ఆఫీస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పూలేకు నివాళులర్పించిన బీసీ సంఘం నాయకులు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బీసీల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన జ్యోతిరావు పూలే చిరస్తాయుడని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బాపట్ల రవికుమార్ పేర్కొన్నారు. పూలే విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలువురు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ యువజన అధ్యక్షుడు ఉప్పలదిన్నె గోపీనాథ్, కంకణాల రాంబాబు ప్రత్తిపాటి సాయి, కృష్ణ చైతన్య, సుబ్బారావు, మహేష్, మారుతి పాల్గొన్నారు.

### తెదేపా కార్యాలయంలో....



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణం 16వ వార్డ్ లో జ్యోతి రావు పూలే చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో అద్దంకి పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు యర్రకుల రామాంజనేయులు, బచ్చుల వాసు, పునురి నరేంద్ర, కాసా పుల్లయ్య,అద్దంకి నరేష్, బౌజంకు నాగరాజు, నన్నాబత్తిన విశ్వరూపచారి, అబ్దులా, గుండెమెడ వెంకట సుబ్బారావు, రసూల్, మాబు మేస్త్రి, మిద్దెబోయిన పాపారావు, తదితరులు పాల్గొన్నారు.




# పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మంగళవారం నుంచి గ్యాస్ బండపై ఒక్కసారిగా 50 రూపాయలు పెంచడం చాలా దుర్మార్గమని పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలనిసిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వెల్లంపల్లి ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్యాస్ రేట్లు తగ్గించాలని కోరుతూ శంకరాపురం, ముండ్లమూరులలో నిరసన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ సంవత్సరాలుగా బిజెపిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంబానీ ఆదానీలకు ప్రభుత్వ రంగ పరిశ్రమని దారాధత్వం చేస్తూ వారిని కుబేర్లుగా చేస్తూ ప్రజల పైన భారాలు మోపుతున్నారని విమర్శించారు. ప్రపంచ వ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ ఇక్కడ గ్యాస్, పెట్రోల్, డీజిల్ రేట్లు ఏమాత్రం తగ్గించక పోగా పెంచుతోందని కేంద్ర ప్రభుత్వం సుంకాల పేరుతో తన ఖాతాలో వేసుకొని ప్రజలకు ఊరట లేకుండా చేస్తుందన్నారు రాష్ట్రంలో ఉన్న గోదావరి బేసిన్‌లో సహజవాయువు నిక్షేపాలను అంబానికి కట్టబెట్టింది వేల కోట్ల రూపాయలు వ్యాపారం చేసుకుని అంబానీ కోటీశ్వరుడు అవుతున్నాడని ప్రజలు మాత్రం ధరలతో కృంగి పోతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో బి.హనుమంతరావు, జి.సత్యం, బి.రాజా రమేష్, జి.ఎర్రయ్య, పి.హనుమయ్య, జి.వెంకటయ్య, యూ.నరసింహారావు, జి.శ్రీను, బి.కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## పశువుల దాహార్తి తీర్చేందుకు నీటి తొట్టెలు



పామూరు, మేజర్‌న్యూస్: వేసవిలో మూగజీవాలకు దాహార్తి తీర్చేందుకు నీటి తొట్టెలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ భాస్కర్ రావు అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామంలో గ్రామ టిడిపి యువ నాయకులు ఐ టీడీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ మార్నేని రామకృష్ణతో కలిసి నూతనంగా నిర్మించనున్న నీటి తొట్టెలకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ మాల్యాద్రి, టిడిపి యువ నాయకులు మార్నేని రామకృష్ణ, టిపి మనోహర్, తేజ, శ్రీను, మాజీ సర్పంచ్ మార్నేని మాలకొండయ్య, మార్నేని రామకృష్ణ, బాసు శ్రీనివాసులురెడ్డి, మన్నం శ్రీనివాసులు, చీమలదిన్నె సుబ్బయ్య, జింక మధు, దాదిరెడ్డిపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ యాకోబు తదితరులు పాల్గొన్నారు.



## వాటర్ ఫిల్టర్ కేంద్రాన్ని పరిశీలించిన సిపిఐ

బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పట్టణంలో వారం రోజులుగా రంగు దుర్వాసనతో సరఫరా అవుతున్న త్రాగునీరు వలన ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు అని సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను వాటర్ ఫిల్టర్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ కార్యదర్శి బక్కా వెంకట రామకృష్ణారెడ్డి బాపట్ల పట్టణ కార్యదర్శి మామిడి బత్తుల అశోక్ సిపిఐ సీనియర్ నాయకులు ముత్తిరెడ్డి నాగేశ్వరరావు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దోనేపూడి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు వీరాయిపాలెం గ్రామ ప్రీ హై స్కూల్‌లో బాబు జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు శుక్రవారం బహుజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఇట్లా వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్య అధితులుగా పాల్గొన్న ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూపల్లి కోటేశ్వరరావు మాట్లాడుతు సమస మాజ పథ నిర్దేశకుల చరిత్రలు విద్యార్థులు కూలంకశంగా తెలుసుకొనుటకు మహనీయుల పేర జరిపే సభలు సమావేశాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనాలని ఆయన పిలుపు నిచ్చారు. తొలుత బాపు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏకేఎన్ చారిట బుల్ ట్రస్ట్ అధినేత అట్లూరి రామారావు తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు ఉచితంగా బట్టలు పంపిణీ చేశారు. విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు బీకేఎంయు జిల్లా ఉపాధ్యక్షుడు కోటేశ్వరావును శాలువా కప్పి పూలదండ వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కరుణానిధి, ప్రధానోపాధ్యాయులు వి.రవిబాబు, ఉపాధ్యాయులు బి.శ్రీనివాసరావు, ఆంజనేయులు, నాగార్జున విక్రమ్, అశ్వని, మస్తాన్ బి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన చైర్మన్ పిచ్చయ్య



దర్శి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పరిశీలించారు. దర్శి పట్టణంలోని ప్రధాన డ్రైన్‌లపై ప్రమాదకరంగా ఉన్న కల్వర్టులను తొలగించి నూతన కలవట్లను నిర్మిస్తున్న పలు వార్డులలో జరుగుతున్న అభివృద్ధి పనులను చైర్మన్ పిచ్చయ్య పరిశీలించారు. పలు సూచనలు, సలహాలను మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో ముడో వార్డు కౌన్సిలర్ ఇత్తడి సునీత దినకర్, టిడిపి నాయకులు శ్రీనాథ్, అంజి, ఎఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విద్యుత్తు అధికారుల ఆకస్మిక తనిఖీలు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలో శుక్రవారం విద్యుత్ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. విద్యుత్ శాఖ అధికారులు 36బృందాలుగా విడిపోయి సుమారు 19 గ్రామాలలో 3150 సర్వీసులు ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. ఈ తనిఖీలలో అనధికారికంగా వాడుతున్న, మాల్ ప్రాక్టీస్ కేసులు, అధిక లోడు వినియోగిస్తున్న వినియోగదారులు మీద కేసులు రాయడం జరిగింది. సుమారు 65 కేసులుకు గాను ఒక లక్ష 48వేల రూపాయలు అపరాధ రుసుము విధించడం జరిగింది. ఈ తనిఖీలు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మార్కాపురం పి.వి.నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిపిఇ, ఒంగోలు హైమావతి ఆధ్వర్యంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మార్కాపురం ఎస్.సియా నాయక్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కంభం, గిద్దలూరు, వై.పాలెం, వివిధ మండలాల ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

## 50శాతం వడ్డీ తగ్గింపు గడువు 30వ తేది వరకు పెంపు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు ఇంటి పన్నులు ఖాళీ స్థలం పన్నులు ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించిన వారికి ఇప్పటి వరకు వున్న వడ్డీ నుండి 50 శాతం వడ్డీ మాఫీ చేసి ఉన్నారు. ఇంటి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు పాత బకాయిలతో కలిపి 2025-26 ఆర్థిక సంవత్సరం వరకు ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించిన వారి ఇంటి పన్నులు, ఖాళీ స్థలం పన్నులపై ఉన్న వడ్డీ నుండి 50శాతం వడ్డీని తగ్గించబడును. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరమునకు గల ఇంటి పన్ను ఏక మొత్తం చెల్లించిన వారికి ఇంటి పన్ను పై ఐదు శాతం రాయితీ కలదు కావున పట్టణ ప్రజలు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీ మీ ఇంటి పన్నులు ఖాళీ స్థలం పన్నులు ఏక మొత్తంలో ఒకేసారి చెల్లించి 50శాతం వడ్డీ మినహాయింపు, ఐదు శాతం పన్ను తగ్గింపు పొందండి ఈ అవకాశం ఈ నెల 30వ తేది వరకు మాత్రమే కలదు. పట్టణ ప్రజల సౌకర్యార్థం ఆదివారం, పండుగ సెలవు దినాలలో కూడా ఇంటి పన్నులు ఖాళీ స్థలం పన్నులు, నీటి పన్నులు కట్టించుకొను కౌంటర్ తెరిచి ఉంచబడునన్నారు. పట్టణ ప్రజలు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ తెలియచేశారు.

## పోషకాహార లోపాన్ని అధిగమించేందుకే 'పోషణ్ పక్వాడా'



అద్దంకి, మేజర్‌న్యూస్: మహిళలు చిన్నారులు పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు భారత ప్రభుత్వం పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని చేపట్టిందని అంగన్వాడి సూపర్వైజర్లు ఇందిరమ్మ, రమాదేవి అన్నారు. మండలంలోని తిమ్మాయపాలెం పట్టణంలోని నంబూరు పాలెం లో గల అంగన్వాడి కేంద్రాల వద్ద ఏడవ పోషణ్ పక్వాడా కార్యక్రమం శుక్రవారం జరిగింది. పిల్లలు మరియు మహిళల్లో ఆరోగ్యకరమైన మరియు పోషకమైన ఆహారాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అనంతరం ఇంటింటికి పర్యటిస్తూ పౌష్టికాహారం గురించి వివరించారు.కార్యక్రమంలో కార్యకర్తలు సుమలత, కనికరమ్మ, బేబీ స్వప్న నాగమ్మ తదితరులున్నారు .

## సాయిబాబా వృద్ధాశ్రమంలో అన్నదానం



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి టిడిపి నాయకులు పమిడి రమేష్ జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దర్శి కురిచేడు రోడ్‌లోని శ్రీ షిరిడి సాయి బాబా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం, పండ్లు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొం డవారి పాలెం తెలుగు యువత నాయకులు పుట్ట నరసింహారావు, గుర్రం బాలకృష్ణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి





కనిగిరి, మేజర్‌న్యూస్: పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని కోరుతూ ఐద్వా ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం కనిగిరి పట్టణంలో మహిళలు గ్యాస్ స్తంభాలతో సుగుణవతమ్మ హాస్పిటల్స్ సెంటర్లో నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమం వెంకటమ్మ అధ్యక్షతన జరిగింది. 5వ కనిగిరి పట్టణ కార్యదర్శి ప్రసన్న మాట్లాడుతూ గ్యాస్ ధరలతో పాటు నిత్యవసర ధరలు పెరగడం వల్ల సామాన్యుడి జీవనం ఇబ్బందికరంగా మారిందని అన్నారు. ఉచిత గ్యాస్ అని చెప్పి గ్యాస్ బారాలు మోపడం సరికాదని విమర్శించారు. పెంచిన గ్యాస్ ధరలు తగ్గించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షమీల, రమణమ్మ, తిరుపతమ్మ, ఎలిషమ్మ, ప్రమీల, చిన్నక్క, ఆదిలక్ష్మి, వరలక్ష్మి, నారాయణమ్మ, రుఫియా, మామిడాల రమణమ్మ, మల్లేశ్వరి, సుప్రియ, లక్ష్మి దేవి తదితరులు పాల్గొన్నారు.

## 21న కనిగిరి మోడల్ స్కూల్లో ప్రవేశ పరీక్ష

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో 2025-2026 విద్యా సంవత్సరానికి గాను ఆరో తరగతి విద్యార్థులకు చేర్చుకొనుటకు ఈనెల 20న జరగవలసిన ప్రవేశ పరీక్ష ఈస్టర్ పండుగ కారణంగా 21కి మార్చడం జరిగిందని ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి తులసి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశ పరీక్ష మార్పు తేదీని గమనించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు కనిగిరి మోడల్ స్కూల్ లో ఈనెల 21 తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు జరిగే పరీక్షకు హాజరుకావాలని చెప్పారు.విద్యార్థులు హాల్ టికెట్ల కొరకు www.cse.ap.gov.in ýñ<‘ www.apms.apcfss.in వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్షపై అవగాహన కొరకు కనిగిరి మోడల్ స్కూల్ నందు ఈనెల 16న ఉదయం 9 గంటలకు ఉంటుందని ఆమె తెలియజేశారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పామూరు, మేజర్‌న్యూస్: రూరల్ డవలప్ మెంట్ స్కీం పనులు జరుగుతున్న నేపథ్యంలో నేడు సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని ఏఈ జిలాని తెలిపారు. పామూరు పట్టణ సబ్ స్టేషన్ పరిధిలో నుచ్చుపొద పీడర్ నందు నుచ్చు పొద, ఇని మెర్ల, తూర్పు కోడిగుడ్లపాడు, పోతవరం, జంగాలపల్లి, తిరగలదిన్నే గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.



# కల్తీ పాలు తయారీదారులపై ఉక్కు పాదం

- కల్తీ పాలు తయారు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు
- పాల కేంద్రాలు, డైరీల వద్ద నిఘా
- పోలీస్ సిబ్బంది పశు పోషకులు వివరాలు సేకరించాలి
- సిఐ వై.రామారావు





దర్శి, మేజర్‌న్యూస్: దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు మండలాల పరిధిలో గతంలో పాలు కల్తీ జరిగింది కాబట్టి ఇప్పుడు కూడా ఆ విధంగా ఎవరైనా కల్తీ పాలు తయారు చేస్తున్నారు అని పూర్తిస్థాయిలో నిఘా బెట్టి అటువంటి వారిపైన కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాలతో దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ దర్శి సీఐ వై.రామారావు ఆధ్వర్యంలో ఒక ప్రణాళిక రచించుకొని గత పది రోజుల నుండి ఆకస్మిక దాడులు నిర్వహిస్తున్నారు. దర్శి సీఐ వై.రామారావు మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సిబ్బంది అందరికీ ఒక్కొక్కరికి ఒకటి రెండు గ్రామాలను అడాప్టేషన్ ఇవ్వడం జరిగిందని, ఆ అడాప్టేషన్ పోలీస్ సిబ్బంది వారికి అప్పగించిన గ్రామంలో ఎంతమంది పాలు సేకరిస్తున్నారు? వారికి ఎవరెవరు రైతులు పాలు పోస్తున్నారు,అలాగే ఆ రైతులకు ఎన్ని ఆవులు లేదా గేదెలు ఉన్నాయి, వారికి ఉన్న ఆవులు లేదా గేదెలకు తగ్గట్టుగా కేంద్రానికి పాలు పో స్తున్నారా లేదా అదనంగా పోస్తున్నారా అనేటువంటి వివరాలను కూడా సదరు విలేజ్ అడాప్టెడ్ పోలీసు సిబ్బంది ద్వారా సేకరించి, ప్రతిరోజు కూడా గ్రామాలలో పాలు పితికే సమయాలలో పోలీసు సిబ్బంది లుంగీలు పంచలు తల గుడ్డలు కట్టుకుని సాధారణ వ్యక్తుల మాదిరిగా వెళ్లి ఆ గ్రామాలలో నిఘా పెట్టి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సిఐ తెలిపారు. దర్శి,ముండ్లమూరు తాళ్లూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న ముగ్గురు సబ్ ఇన్స్పెక్టర్లు,సిబ్బంది అందరూ కూడా ప్రతిరోజు కొన్ని కొన్ని గ్రామాలను ఎంచుకొని ఆకస్మికంగా ఈ పాలు కల్తీ గురించి తనిఖీలు నిర్వహించాలని కోరారు. సాధారణంగా కల్తీ పాలు తయారు చేయడానికి కొంతమంది గతంలో పామాయిల్, యూరియా ఇంకా ఇతరత్రా హానికర పదార్థాలను కలిపి వారికి సహజంగా వచ్చిన పాలకంటే రెండంతలు పాలు తయారుచేసి కేంద్రానికి పోసేవారు. సమాజంలో పుట్టిన పసిబిడ్డ దగ్గర నుండి ముసలి వారి వరకు కూడా పాలు, పాల పదార్థాలను ఆహారంగా తీసుకుంటా ఉంటారు. దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరికి పాలు ఎంతో అవసరం ఉంటుంది. అటువంటి పాలు, పాల పదార్థాలలో కల్తీ అంటే పామాయిల్ యూరియా ఇంకా ఇతర హానికర పదార్థాలను కలిపి సొమ్ము చేసుకోవడం అమానవీయం అన్నారు. గ్రామాలలో రైతాంగం కానీ ఇంకా ఎవరైనా వ్యాపారస్తులు గాని ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఆశకు పోయి పాలల్లో ఎవరైనా ఈ హానికర పదార్థాలు కలిపినట్లయితే అటువంటి వారి మీద చట్టపరంగా కఠిన చర్యలు కూడా తీసుకొనబడునని సిఐ రామారావు హెచ్చరించారు. దర్శి సర్కిల్ పరిధిలో ప్రతిరోజు కూడా గ్రామాలలో గాని పాల కేంద్రాల్లో గాని డైరీలలో గాని పోలీసు వారి మెగా పెట్టి ఆకస్మికంగా తనిఖీలు చేస్తూ ఉన్నాము. ఎవరైనా పాలు కల్తీ చేస్తున్నట్లు మీకు సమాచారం ఉన్నట్లయితే అటువంటి వారి గురించి స్థానిక ఎస్సైకి గాని లేదా సర్కిల్ ఇన్స్పెక్టర్ కానీ సమాచారం ఇచ్చినట్లయితే వారి పట్ల కఠినంగా వ్యవహరించబడును. సమాచారం ఇచ్చినటువంటి వారి వివరాలు గోపియంగా ఉంచబడునని సిఐ రామారావు అన్నారు.

## పారిశుద్ధ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



కనిగిరి, మేజర్‌న్యూస్: పారిశుద్ధ్యం పట్ల అలసత్వం వహిస్తే ప్రభుత్వ పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 14వ వార్డులోని లాడే సాహెబ్ బజార్‌లో ఆయన పర్యటించారు. వార్డుల్లో పారిశుద్యం చేయుట లేదని డ్రైడే ఫ్రైడే కార్యక్రమాలు నిర్వహించడం లేదని ప్రజలు మున్సిపల్ చైర్మన్ దృష్టికి తెచ్చారు .పట్టణంలో ఎక్కడ కూడా అపరిశుభ్రంగా ఉండ కుండా చూడాలని ప్రజలు నుండి ఫిర్యాదులు వచ్చినట్లయితే సహించేది లేదన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఆరోగ్య సిబ్బంది డ్రైడే ఫ్రైడే కార్యక్రమాలు పట్ల నిర్లక్ష్యంగా ఉండి ప్రజలకు పరిసరాలు పరిశుభ్ర త గురించి అవగాహన కల్పించక పోతే విష జ్వరాలైన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. పారిశుద్ధ్యం ఆరోగ్యం, జీవన ప్రమాణాలకు సంబంధించినది కాబట్టి ప్రతి ఒక్కరూ పారిశుద్ధ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ్ పక్వాడపై అవగాహన



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని లింగారెడ్డిపల్లి అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిషోర్ బాలికలు, డ్వాక్రా సభ్యులు తో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం.వి.ఎస్ పార్వతి సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా పౌష్టికాహార పక్షోత్సవాల లోగోను ప్రదర్శించి, న్యూట్రి గార్డెన్ ఆవశ్యకతను, అందులో పండించే ఆర్గానిక్ ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, ఔషధాలను గూర్చి వివరించి అన్ని పాఠశాలల్లో వీటిని ఏర్పాటు చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రంలో ప్రదర్శించిన పోషక పదార్థాలు వాటిలో ఉండే పోషకాలను, తీసుకుంటే కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. ఆరోగ్య సిబ్బంది వ్యాధి నిరోధక టీకాలు, తల్లి బిడ్డ ఆరోగ్య సంరక్షణ గురించి వివరించారు. అనంతరం గ్రామంలోపౌష్టికాహార ప్రాముఖ్యతపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిహెచ్. నాగార్జున రెడ్డి, ఎం.ఎల్.హెచ్.పి షేక్ నాగూర్ మీరా, ఎంఎస్.కె.ఓ మాధవి అంగన్వాడి కార్యకర్తలు సిహెచ్ సరస్వతి, ధనమ్మ, జ్యోతి ఆశ వర్కర్ నాగమణి, డ్వాక్రా లీడర్ సుభాషిణి, గ్రామంలో గర్భిణీలు, బాలింతలు, కిషోర్ బాలికలు, డ్వాక్రా సభ్యులు, పిల్లలు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని శాంతియుత ర్యాలీ



బాపట్ల, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అప్రజాస్వామిక వక్ఫ్ సవరణ చట్టాన్ని తక్షణమే భేషరతుగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బాపట్ల అంజుమన్ ఏ ఇస్లామియా ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. బాపట్ల నియోజకవర్గంలోనీ పలు మసీదుల నుంచి వేలాది మంది ముస్లిం సోదరులు ,మతపెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ,లౌకికవాదులు పాల్గొన్నారు. స్థానిక పాత బస్టాండ్ వద్ద గల అంజుమన్ ఇస్లామియా మసీదు నుండి బయలుదేరిన ర్యాలీ చీల్ రోడ్డు పాత బస్టాండు అంబేద్కర్ సర్కిల్ మీదుగా తహసిల్దార్ కార్యాలయం వరకు వేలాది మందితో భారీ ర్యాలీ చేరింది .అంతకుముందు అంబేద్కర్ సెంటర్లో ముస్లిం సోదరులు మానవహారం నిర్వహించారు. జుమ్మా నమాజ్ అనంతరం జాతీయ జెండాలు ,ప్లకార్డులు, ఫ్లెక్సీలతో ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసన వ్యక్తం చేశారు.

## కె.వి.నరసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాలలో ఆధునిక వసతులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె కదిరివెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత ప్లస్2 కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యా ర్థులకు అన్నివసతులు ఉన్నట్లు విద్యార్థులను కళాశాలలో చేర్పించాలని పదవతరగతి చదివిన విద్యార్థులను తల్లిద ండ్రులను ప్లస్ కళాశాల సిబ్బంది కలిసి ప్రత్యేక అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలం లోని మైలుచెర్ల, వి.బైలు, చెన్నపునాయునిపల్లె, గణేశునిపల్లె, రేగులచెలక, ఏ.కొత్తపల్లి, అంబవరం గ్రామాల్లో పర్యటించి పదవతరగతి పూర్తిచేసిన విద్యార్థులను గుర్తించి తల్లిదండ్రులను కలిశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల తో కళాశాల సిబ్బంది మాట్లాడుతూ శీలంవారిపల్లె కె.వి.న రసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాల నందు ఇంటర్మీడియట్ బైపిసి, ఎంపిసి గ్రూపులు ఉన్నట్లు కళాశాల ప్రారంభించిన గత మూడు సంవత్సరాల కళాశాల విద్యార్థుల ఫలితాలు చూడాలని ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు విద్యార్థిని విద్యార్థులకు భోజన సదుపాయాలు వసతులు గురించి అదేవిధంగా కళాశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్య తదితర విషయాలను తెలిపి విద్యార్థులను స్వంతఇంటి పిల్లలుగా చూస్తున్నట్లు విద్యార్థులను కళాశాలలో చేర్పిం చాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సి పాల్ యన్.తిరపతయ్య, సిబ్బంది యన్.వెంకటరామయ్య, జి.రవిబాబు, డి.నాగేశ్వరరావు, వి.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల పట్టణం ఉలిక్కిపడ్డ సంఘటన







బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలలో నిమగ్నమైన బాపట్ల జిల్లా కేంద్రం ఒక్కసారిగా ఉలిక్కి పడింది. పట్టణంలో రైల్వే స్టేషన్ రోడ్‌లో గల శ్రీ వెంకట వర్షిక సాయి మోక్షిత్ టూర్స్ అండ్ ట్రావెల్స్ దుకాణంలో ప్రొప్రైటర్ తులబందుల లక్ష్మీనారాయణ(67) స్నేహితురాలు నల్లమోతు మాధవి(56) ఇద్దరూ మంటల తో కాలుతూ దుకాణంలో నుండి బయటికి వచ్చారు. గమనించిన పక్క దుకాణదారులు విక్రయదారులు చూసి వారిపై నీళ్లు పోసి మంటలను అదుపులోకి తీసుకువచ్చి పట్టణ సీఐకు ఫిర్యాదు చేశారు వెంటనే స్పందించని పట్టణం సీఐ రాంబాబు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి ప్రైవేట్ అంబులెన్స్ ద్వారా బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఆసుపత్రిలోనే ఇరువురు వద్ద స్టేట్మెంట్ తీసుకొని కేసు నమోదు చేశారు పట్టణ సీఐ.వైద్యులు ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం ఇరువురిని గుంటూరు తరలించారు. స్థానికులు తెలిపిన సమాచారం మేరకు లక్ష్మీనారాయణ మాధవి 20 సంవత్సరాలుగా స్నేహంగా ఉంటూ వ్యాపార లావాదేవీల్లో ఇరువురు కష్టనష్టాలను పాలుపంచుకుంటూ ఉన్నారని, లావాదేవీలలో అవ కతవకలు రావడంతో మాధవి లక్ష్మీనారాయణ ప్రశ్నించిందని ఆమెకు ఎదురు చెప్పడంతో డబ్బులు ఎప్పుడు ఇస్తామని నిలదీయడంతో గొడవకు దారితీసిందని తెలిపారు. పథకం ప్రకారం సూర్యాలంక రోడ్డులో గల పెట్రోల్ బంకులో ప్లాస్టిక్ సీసాలో పెట్రోల్ కొట్టించుకొని ట్రావెల్స్ దుకాణానికి వచ్చి లక్ష్మీనారాయణతో గొడవకు దిగి నేను చనిపోవాలనుకుంటున్నాను నాతోపాటు నిన్ను తీసుకువెళ్తాను అంటూ పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని కౌగిలించుకుంది. ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్రమంలో సూపరిన్టెంట్ డాక్టర్ క సిద్ధార్థ్ ఇరువురిని పరిశీలించారు. లక్ష్మీనారాయణకు 45% శరీర గాయాలు కాగా మాధవికి 80 శాతం గాయాలు అయ్యాయని తెలిపారు.

## పూలే జీవితం ఆదర్శనీయం
### - మంత్రి గొట్టిపాటి

బల్లికురవ, మేజర్‌న్యూస్: దశాబ్దాల క్రితమే మహిళల విద్య కొరకు అలుపెరగని పోరాటం చేసిన జ్యోతీరావు పూలే, సావిత్రీబాయిల ఆదర్శంగా రాష్ట్ర వ్యాప్తంగా కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలను ఏర్పాటు చేస్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. అద్దంకి నియోజకవర్గం లోని బల్లికురవ,ఏల్చూరులలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలకు మంత్రి గొట్టిపాటి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అద్దంకి నియోజకవర్గ పరిధిలో సుమారు రూ.3 కోట్లతో రెండు బాలికల విద్యాలయాను నిర్మిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బాలికల విద్య పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు స్పష్టం చేశారు. ఆరు నెలల వ్యవధిలోనే విద్యాలయాల నిర్మాణాలను పూర్తి చేసి విద్యార్థినిలకు అందుబాటులోకి తీసుకు వస్తామని మంత్రి ప్రకటించారు. రాష్ట్రంలో పాఠశాల విద్యకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వం విద్యను పేదలకు దూరం చేయడమే కాకుండా నిధుల దుర్వినియోగానికి పాల్పడిందని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో కస్తూర్బా విద్యాలయాల్లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థినిలు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. అదే విధంగా వైసీపీ ప్రభుత్వం దాదాపు 12,000 మంది పైగా విద్యార్థులు పాఠశాల విద్యకు దూరమై, డ్రాపవుట్స్ గా మిగిలారని మంత్రి గొట్టిపాటి ఆవేదన వ్యక్తం చేశారు.

## క్విస్ కళాశాలలో ముగిసిన ఐదు రోజుల డ్రోన్ వర్క్‌షాప్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల, ఎన్ ఐటీ రూర్కెలా సంయుక్తంగా నిర్వహించిన ఐదు రోజుల బూట్ క్యాంప్ శుక్రవారం ముగిసింది. మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వారి సౌజన్యంతో నిర్వహించిన డ్రోన్ టెక్నాలజీ వర్క్ షాప్ లో దాదాపు 120 మంది విద్యార్థులు పాల్గొని వివిధ అంశాల గురించి తెలుసుకున్నారు. వారు నేర్చుకున్న దానిని టెక్నికల్ పేపర్ల రూపంలో ప్రదర్శించి, వారి ఆలోచనలను పంచుకున్నారు. కళాశాలలోని రామానుజన్ సెమినార్ హాలులో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, డీపీఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ బి.వి. సుబ్బారావు, ఎన్ ఐటీ రూర్కెలా ప్రొఫెసర్ డాక్టర్ బాలాజీ, సీఎస్ సీడీఈ డీన్, డీపీఎస్ ఆర్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ భార్గవ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులకు ఇది అద్భుతమైన అవకాశం అని అన్నారు. ఈ వర్క్ షాప్‌లో ఎన్నో నేర్చుకున్నారని, విద్యార్థులు స్టార్టప్ ఐడియాలతో ముందుకు రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడూతు క్విస్ యాజమాన్యానికి, ఎన్ ఐటీ రూర్కెలా ప్రొఫెసర్లకి ధన్యవాదాలు తెలియజేశారు. గతంలో డ్రోన్ అంటే ఫొటోలు, వీడియోలు తీసేందుకే అని అనుకున్నామని, కానీ ఈ వర్క్ షాప్ తర్వాత ఆ ఆలోచన పూర్తిగా మారిపోయిందని, డ్రోన్ తో అద్భుతాలు సృష్టించవచ్చని తెలుసుకున్నామని అన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం స్ఫూర్తిదాయకం

### – జయంతిలో ఎస్పీ దామోదర్ ఘన నివాళి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మహాత్మా జ్యోతిరావు పూలే గారి ఆశయాలను, సమాజసేవా భావాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త, ఉద్యమకారుడు, సతీసహగమనం, అంటరానితనం వంటి అనేక సాంఘీక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాటం చేసారని, కుల వ్యవస్థ నిర్మూలనకు పాటు పడ్డారని, బాలికలు, ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధికి సామాజిక చైతన్య కార్యక్రమాలు చేపట్టారని, వితంతువుల పట్ల వివక్షను ఖండించారని, బడుగు, బలహీన వర్గాలు ఆర్థికంగా,సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి కోసం, మానవ హక్కుల కోసం పోరాడిన మహోన్నత ఉద్యమకారుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఆర్ఐ సీతారామిరెడ్డి, రమణ రెడ్డి, ఏఆర్ ఎస్సైలు రవి కుమార్, ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఎంసీ చైర్మన్‌కు అభినందనలు



పామూరు, మేజర్ న్యూస్: కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్‌కు అభినందనలు వెలువెత్తాయి. ఏఎంసీ చైర్మన్‌గా నియమితులైన శుభ సందర్భంగా శుక్రవారం సాయంత్రం పట్టణంలోని అంకాలమ్మ వీధిలోని ఒడ్డుపాలెం రామ్ నగర్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పాల్గొన్నారు. కేక్‌కట్ చేసి శాలువాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. యారవ శ్రీనన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ కేరింతలు చేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల నాగేశ్వరరావు, జనసేన పిసిపల్లి మండల అధ్యక్షులు బండారు రాజు, వేముల మల్లి, వేముల జయరాములు, రాజు, ఇర్ల రమేష్, గురవయ్య, నారాయణ,మల్లికార్జున, రత్తయ్య, పెద్ద పుల్లయ్య పాల్గొన్నారు.

## మండలంలో రేషన్ కొరతతో ప్రజల అవస్థలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కొన్నిగ్రామాలలో రేషన్ బియ్యం అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ఇవేమీ పట్టవంటూ రేషన్ డీలర్లు, సంభదిత అధికారులు వ్యవహరించడంపై పలువురు రేషన్ లబ్ధిదారులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో కొన్నిగ్రామాలలో లబ్ధిదారులకు రేషన్ అందగా మరికొన్ని గ్రామాల్లోని ఆయా రేషన్ దుకాణాల పరిధిలో 15,20 మంది లబ్ధిదారులకు రేషన్ ఇవ్వలేదు. లబ్ధిదారులు రేషన్ పంపిణీ చేసే యండియు ఆపరేటర్లను అడుగుతుంటే మాకు తెలియదు డీలర్లను అడగండి స్టాకు తక్కువ వచ్చిందని చెప్తున్నారని పలువురు అంటున్నారు. అంతేకాకుండా మండలంలో కొందరు డీలర్లు రేషన్ బియ్యం పక్కదారి పట్టిస్తున్నట్లు గ్రామాల్లో ప్రజలు గుసాగుసలాడుతున్నారు. రేషన్ పూర్తిస్థాయిలో పంపిణీ చేయకపోవడంపై ఎన్ఫోర్సుమెంటు డిటి రమేష్‌ను వివరణ కోరగా కొన్నిగ్రామాలలో రేషన్ బియ్యం కొరత ఉన్నమాట వాస్తవమని ఇదే విషయంపై ఇటీవల డీలర్లతో సమావేశం నిర్వహించినట్లు గతంలో ఉన్న డీలర్లు నిల్వఉన్నస్టాకును డీలర్లకు అప్పగించకపోవడంతో వ్యత్యాసం వస్తున్నట్లు లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు అంతేకాకుండా రేషన్ డీలర్లు బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డిటి తెలిపారు.

## 121 మంది క్విస్ విద్యార్థుల రక్తదానం

### – రిమ్స్, క్విస్ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం జరిగింది. రిమ్స్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్, క్విస్ ఎన్ ఎస్ ఎస్, ఎన్ సీసీ సంయుక్త ఆధ్వర్యంలో దీనిని నిర్వహించారు. ఈ శిబిరంలో 121 మంది క్విస్ విద్యార్థులు, ఫ్యాకల్టీ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను విద్యాసంస్థల అధినేత డాక్టర్ సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ గాయత్రి అభినందించారు. వేసవిలో రక్తం అవసరం చాలా ఎక్కువగా ఉంటుందని, కానీ నిల్వలు మాత్రమే తక్కువగా ఉంటాయని, అలాంటి ఇబ్బందులను అధిగమించేందుకు ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని ఈ సందర్భంగా కల్యాణ్ చక్రవర్తి పిలుపునిచ్చారు. రక్తదానం ప్రాణదానంతో సమానం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని క్విస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హనుమంతరావు, హెచ్‌వోడీ డాక్టర్ జి. శ్రీనివాసరావు ప్రారంభించారు. కార్యక్రమాన్ని కల్చరల్స్, ఎన్ ఎస్ ఎస్ డీన్ డాక్టర్ నవనీత కృష్ణన్, స్టూడెంట్ అసోసియేట్ డీన్ డాక్టర్ వాసుబాబు పర్యవేక్షించారు. కార్యక్రమంలో రిమ్స్ కి చెందిన డాక్టర్ మానసేశ్, సుధ, మోహన్ రెడ్డి, సుధీర్ బాబు, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## శక్తి యాప్‌తో మహిళలకు భద్రత: ఎస్ఐ



కొమరోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళల భద్రత కోసం శక్తి యాప్ను రూపొందించిందని తద్వారా మహిళలకు పూర్తిస్థాయి భద్రతకు ఎటువంటి లోటు లేకుండా ఉంటుందని స్థానిక ఎస్సై జక్కుల నాగరాజు శుక్రవారం సర్వైట్ స్కూల్లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో తెలియజేశారు. సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించారు. అనంతరం ఎస్సై నాగరాజు మాట్లాడుతూ గతంలో మహిళల భద్రత కోసం దిశా యాప్ ఉండేదని అందుకోసం ప్రస్తుతం దిశ యాప్ స్థానంలో శక్తి యాప్ ను రూపొందించడం జరిగిందని, దీని ద్వారా మహిళలు ఈ యాప్ ను సంబంధించిన ఆండ్రాయిడ్ ఫోన్లో యాప్ను ఇన్స్టాల్ చేసుకుని, గృహాల వద్ద అయినా, ప్రయాణాలలో అయినా, పాఠశాలల వద్ద అయినా, ఎక్కడైనా ఎటువంటి ఇబ్బందికర పరిస్థితి తలెత్తిన వెంటనే యాప్ ద్వారా సమాచారాన్ని తెలియజేసినట్లయితే, నిమిషాలలోనే పోలీసులు సంఘటన ప్రాంతానికి చేరి వారిని కాపాడే అవకాశం ఉంటుందని, మహిళలందరూ కూడా ఈ యాప్‌ను డౌన్లోడ్ చేసుకుంటూ తమకు సంబంధించిన వారికి కూడా యాప్‌ను డౌన్లోడ్ చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే :ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి వ్యాఖ్యానించారు. పూలే జయంతి సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఒక వ్యక్తి అభివృద్ధి చెందాలంటే విద్య ద్వారానే సాధ్యమని, అటువంటి విద్యను వెనుకబడిన వర్గాలకు అందజేసి వారి అభివృద్ధికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి పూలే అని వారి ఆశయాలే లక్ష్యంగా నేడు ఎన్డీయే ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించే దిశగా పాలన సాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్, పట్టణ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఏఎంసి చైర్మన్ రమాశ్రీనివాస్‌కు సత్కారం



పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్‌ను వగ్గంపల్లి పంచాయతీ పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పారా వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఏఎంసీ చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా శుక్రవారం సాయంత్రం పట్టణంలోని ఏఎంసి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. రానున్న రోజుల్లో మరెన్నో పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తిరివీది ఖాజా, పత్తు మస్తాన్ పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారంతోనే ఆరోగ్యం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: గర్భం దాల్చినప్పటి నుండి ప్రసవం అయ్యేంత వరకు పౌష్టిక ఆహారం తీసుకున్నట్లు అయితే పుట్టే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని అంగన్వాడీ సూపర్ వైజర్ సునీత అన్నారు. మండలంలోని వేంపాడులోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ సునీత మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు ఆకు కూరలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు పోషణ పక్వడ అనే అంశంపై అవగాహన కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. అనంతరం గర్భిణీలు, బాలింత లకు బాల సంజీవని కిట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త జ్యోతి, శారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడపై అవగాహన తప్పనిసరి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: పోషణ పక్వాడ అవగాహన గర్భిణీ స్త్రీలకు ఎంతో ఉపయోగపడుతుందని టంగుటూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి కే.మల్లేశ్వరి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కామేపల్లి సెక్టార్ పరిధిలో పలు అంగన్వాడి సెంటర్‌లో ఉన్న పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా సందర్శించారు ప్రధానంగా అంగన్వాడి కేంద్రాలపై ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా సెంటర్స్ నడిపించాలన్నారు. అప్పుడే నమ్మకం కలిగే చోట తమ పిల్లలను సెంట్రల్‌లో పంపించడం తోపాటు గర్భిణీ స్త్రీలకు, బాలింతలు కేంద్రాలపై దృష్టి పెడతారని మరోసారి గుర్తు చేశారు. కేంద్రాలపై అంగన్వాడి కార్యకర్తలు సమయపాలన తప్పక పాటించాలన్నారు. వీరి వెంట సెక్టార్ సూపర్వైజర్ ఎల్.విజయ, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## ఎయిడ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమాలు అభినందనీయం

### – మంత్రి సత్యకుమార్‌ను కలసిన బి.వి.సాగర్




ఒంగోలు, మేజర్‌న్యూస్ : హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు మెరుగైన వైద్య సేవ అందించడంలో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిరంతరంచడంలో ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య కుటుంబ వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం ఒంగోలుకు వచ్చిన మంత్రి సత్య కుమార్‌ను హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఉమ్మడి జిల్లాలో హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల కొరకు అందిస్తున్న వైద్య సేవలో నియంత్రణ కోసం చేస్తున్న ప్రచార అవగాహన కార్యక్రమాలు సోషల్ మీడియా, కళాశాలలో పాఠశాలల్లో వివిధ రకాల కంపెనీలలో క్షేత్రస్థాయిలో ప్రజలకు కరపత్రాల ద్వారా నియంత్రణ కొరకు చేస్తున్న కార్యక్రమాలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సంవత్సరం జాతీయ స్థాయిలో జాతీయ ఎయిడ్స్ నియంత్రణసంస్థ వారు విడుదల చేసిన ఫలితాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణలో ఏడవ స్థానం రావటం అభినందనీయమని హెచ్ఐవి ఎయిడ్స్‌వ్యాధి నియంత్రణ నిర్మూలన కొరకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని బివి.సాగర్ మంత్రి అభినందనలు తెలియజేశారు.

## పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

### – ఏపి కౌలురైతు సంఘం డిమాండ్




ఒంగోలు, మేజర్‌న్యూస్ : పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరపై 'బోనస్' ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం డిమాండ్ చేసింది. శుక్రవారం నాడు ఒంగోలు సుందరయ్య భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వై రాధాకృష్ణ,ఎం హరిబాబు మాట్లాడారు. రైతు సంక్షేమ ప్రభుత్వాలుగా ప్రచారం చేసుకునే పాలకవర్గాలు ఆచరణలో రైతు వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ రైతాంగ ఆత్మహత్యలకు పురి కొలుపుతున్నట్లు ఆరోపించారు. ఈ ఏడాదివాణిజ్య పంటల దిగుబడులపై గిట్టుబాటు ధర లభించిన పరిస్థితి నెలకొందని, రైతాంగాన్ని ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు బహిరంగ మార్కెట్ కంటే 'తక్కువగా 'మద్దతు ధరలు ప్రకటించటం సిగ్గుచేటన్నారు. గిట్టుబాటు ధరల కోసం కో కో రైతులు 15న, పొగాకు, మిర్చి రైతులు 16 గుంటూరులో ధర్నా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. సంఘ జిల్లా కార్యదర్శి వి. బాలకోటయ్య మాట్లాడుతూ జిల్లాలో 46 వేల మంది కౌలు రైతులు ఉండగా కేవలం 10%, మందికే బ్యాంకులు ఋణం అందించాయన్నారు. బ్యాంకుల నుంచి ఋణ పరపతి లభించక అప్పులపాలయి ఇద్దరు రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని గుర్తు చేశారు. కౌలు రైతులందరికి బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

## గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు కలెక్టర్ ఘన స్వాగతం



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల రూరల్ మండలం వాడరేవు సముద్ర తీరం వద్ద ఉన్న స్థానిక ఐటిసి గెస్ట్ హౌస్ కు శుక్రవారం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేరుకున్నారు.ఆయన రాక సందర్భంగా జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తుషార్ డ్యూడీ మరియు చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్ లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఈ నేపథ్యంలో పలువురు రెవిన్యూ, ఇతర శాఖల అధికారులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు.





# మహాత్మ జ్యోతిరావుపూలే ఆశయాలను కొనసాగిద్దాం

### ఒంగోలులో ఘనంగా పూలే 199 జయంతి వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఒంగోలులో ఘనంగా నిర్వహించారు. నగరంలోని విగ్రహాలకు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు నిర్వహించి, ఆయన ఆశయ సాధనకు పిలుపునిచ్చారు.

**మహాత్మ జ్యోతి బా పూలే, సావిత్రి బా పూలేలకు భారతరత్న ప్రకటించాలి – నీలం**

మహాత్మ జ్యోతిబా పూలే సావిత్రి సావిత్రి బా పూలేలకు భారతరత్న ప్రకటించాలని అలాగే బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని, కుల గణన జరిపి ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లు పెంచాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. ఒంగోలు కొత్త మార్కెట్ వద్ద ఉన్న జ్యోతి బా పూలే జయంతి సందర్భంగా మాల మహానాడు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ భారతదేశ సామాజిక విప్లవ చైతన్య మూర్తి జ్యోతిబా పూలే అని, 200 ఏండ్ల క్రిందటే బ్రాహ్మణిజంపై తిరుగుబాటు చేసిన సామాజిక విప్లవకారులు అన్నారు. ఈ కార్యక్రమంలో దారా అంజయ్య, కాకుమాను రవి, కస్తుర్తి రాజు, దారా కోటేశ్వర రావు, ఎస్కే హరికృష్ణ తదితరులున్నారు.

**ఏ.కే.యూలో పూలే – అంబేద్కర్ జయంతి వేడుకలు**

ఆనాటి రోజుల్లో వేళ్ళూను కొని ఉన్న సామాజిక రుగ్మత, అంటరానితనం, అస్పృశ్యత, నిరక్షరాస్యత నిర్మూలన తదితర అంశాలను రూపు మాపేందుకు అహర్నిశలూ కృషి చేసిన ఆ ఇద్దరు మహనీయులు భారతావని గర్వించదగిన మహా పురుషులని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు అన్నారు. స్థానిక ఏ.కే.యూ సమావేశపు హాలులో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి అనుమతితో శుక్రవారం ఘనంగా నిర్వహించిన పూలే 199వ – అంబేద్కర్ 134వ జయంతోత్సవ కార్యక్రమానికి ఏ.కే.యూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.రాజమోహన్‌రావు అధ్యక్షత వహించారు. ముందుగా మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ల చిత్ర పటాలకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్, ప్రీతమ్ హర్షవర్ధన్‌తో పాటు పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.







**జిల్లా కాపు సంఘం కార్యాలయంలో...**

మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను జిల్లా కాపుసంఘం ఆధ్వర్యంలో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కొక్కిరాల సంజీవకుమార్, ప్రధాన కార్యదర్శి తంజావూరి శ్రీనివాసమూర్తి, ఉపాధ్యక్షులు నరహరి సాంబయ్య, చింతలపల్లి నారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉమ్మడిశెట్టి శ్రీనివాసరావు మరియు కాపు సంఘం నాయకులు బూదె రామ్‌రాజ్‌కుమార్, కొల్లా హనుమంతరావు, అయినాబత్తిన గోపికృష్ణ, వల్లంశెట్టి హనుమంతరావు, మేకల నారాయణ, చెన్నంశెట్టి శివ, లింగిశెట్టి సుబ్బారావు,రావెళ్ళ ఆంజనేయులు, అడుసుమిల్లి వీరబ్రహ్మం,టంగా సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

**కొత్తపట్నంలో....**


మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడు కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు ఎం శ్రీదేవి అధ్యక్షతన జరిగింది. ఉపాధ్యాయులు మహాత్మా రావు జ్యోతిరావు పూలే దంపతులు చిత్రపటమునకు పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీదేవి, పాఠశాల సెక్రెటరీ హరిబాబు. వెంకట్రావు, శ్రీనివాసన్, మధు సార్, పిడి సాయి కిషోర్, వాసు, శరత్ చంద్ర, అరుణ్ కుమారి, రజిని, కాజమ్మ, ఉమామహేశ్వరి, పద్మశ్రీ పిడిలు పాల్గొన్నారు.

**మార్గదర్శి జ్యోతిరావు పూలే – వినుకొండ రాజారావు**

ప్రజలలో అనాదిగా పాతుకుపోయిన వివక్షలను నిర్మూలింటానికి మహాత్మాపూలే తన జీవితాన్ని త్యాగం చేసి మార్గదర్శి అయినారని ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు అన్నారు. గుంటూరులోని రీజినల్ లేబొరేటరీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలేజయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మహాత్మాపూలే చిత్రపటానికి అంజలి ఘటించి వినుకొండ రాజారావు నివాళులు అర్పించారు. ముఖ్య అతిథి డాక్టర్ శోభారాణి సివిల్ సర్జన్ బ్యాక్టీరియాలజిస్ట్ మాట్లాడారు. కార్యక్రమంలో లేబొరేటరీ సిబ్బంది డాక్టర్ సిరాజుద్దీన్ ఖాన్, డాక్టర్ శారద, విజయ్‌కుమారి, జయప్రకాష్, జయలక్ష్మి, వెంకట్రావు, రామకృష్ణ, ధనలక్ష్మి, కళ్యాణి, వాణి, శివకుమార్, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిరస్మరణీయులు మహాత్మా జ్యోతిబాపూలే : ఎమ్మెల్యే

చీరాల, మేజర్‌న్యూస్ : చీరాల చదువు ప్రధానితో గుర్తించి భార్య సావిత్రిబాయికి చదువు నేర్పించి సమాజం లో స్త్రీ లు సగభాగం అని, వారి అభివృద్ధి వలనే సమాజం అభివృద్ధి చెందుతుంది అన్న మహనీయులు జ్యోతిరావు పూలే అని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు.శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతిని పురస్కరించుకుని సూళ్లూరుపేట నందు గోకుల్ కృష్ణ ఇంజనీరింగ్ కళాశాల లో విద్యార్థులతో కలిసి జ్యోతిబా పులే చిత్రపటానికి పుష్ప మాలతో నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గాంధీజీ కంటే ముందుగా మహాత్మ బిరుదుతో జన నీరాజనాలు అందుకున్న గొప్ప వ్యక్తి మహాత్మా జ్యోతిరావ్ పూలే అని, ఆ అభివృద్ధి కేవలం విద్యతో సాధ్యమని భావించి అందుకోసం ఎన్నో మహిళా పాఠశాలలు ఏర్పాటు చేసి మహిళా సాధికారతకు అశేష కృషి చేసిన సంఘ సంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాలేజీ యాజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## జ్యోతిరావుపూలేకు ఘన నివాళి



చీరాల, మేజర్‌న్యూస్ : చీరాల మహాత్మ జ్యోతి రావు పూలే 198వ జయంతి సందర్భంగా చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కరణం వెంకటేష్ బాబు సూచనలతో చీరాల మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక గడియారం స్థంభం సెంటర్‌లో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆశయాలను అందరు ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గవిని శ్రీనివాసరావు, చీరాల నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు సాధు రాఘవ ,కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు యాతం మేరిబాబు మరియు నాయకులు పాల్గొన్నారు.